
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 21, జనవరి 2024 16 పేజీలు



## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలి : కలెక్టర్ హనుమంతు



16లో...




# ఎస్ఎంసి ఎన్నికల ప్రక్రియ షురూ

- తల్లిదండ్రుల జాబితాల ప్రదర్శన
- ఈ నెల 22, 23న అభ్యంతరాల స్వీకరణ
- నిబంధనల ప్రకారం ఎన్నికలు

వివరాలు 2 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట

ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా పాఠశాల యాజమాన్య కమిటీ(ఎస్ఎంసి)లకు ఎన్నికలు నిర్వహించేందుకు గాను నోటిఫికేషన్ జారీ కావడంతో శనివారం అధికారులు ఎన్నికల ప్రక్రియను అధికారులు శనివారం ప్రారంభించారు. ఈ మేరకు తల్లిదండ్రుల జాబితాలను ఆయా పాఠశాలల నోటీస్ బోర్డులపై ప్రదర్శించారు. నోటిఫికేషన్ విడుదల కావడంతో వెంటనే అధికారులు ఎన్నికల ప్రక్రియ ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేసేందుకు గాను ప్రభుత్వం విద్యాహక్కు చట్టం ప్రకారం 2009 నుండి పాఠశాల యాజమాన్య కమిటీలను ఎన్నిక చేస్తూ వచ్చింది. చివరగా 2019, నవంబర్‌లో ఈ కమిటీలను ఎన్నిక చేసింది. 2021, నవంబర్‌తో కమిటీల పదవీ కాలం రెండు సంవత్సరాలు పూర్తి అయింది.




## పేదల పాలిట వరంగా వికసిత భారత్ సంకల్ప యాత్ర : కేంద్ర మంత్రి ఆర్‌కె.సింగ్

బీబీనగర్, జనవరి 20 ప్రభాతవార్త :

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే ప్రచార కర్తలని, అర్హత ఉన్న ఏ ఒక్కరు పథకం లబ్ది పొందకుండా మిగిలిపోకూడదన్న గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారని కేంద్ర విద్యుత్ పునరుత్పాదక శాఖా మంత్రి రాజ్‌కుమార్ సింగ్ అన్నారు.

16వ పేజీలో...



## అర్హులైన పట్టభద్రులు ఓట్లు నమోదు చేయించుకోవాలి

జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

నల్గొండ-వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గంకు జరుగు ఉపఎన్నికలో అర్హులైన పట్ట భద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి విజ్ఞప్తిచేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్ట భద్రుల నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ జాబితా తాజాగా రూపొందించడం జరుగుతుందన్నారు.

2 లో..

# పూత పూయని మామిడి

- తెగుళ్ల బారిన మామిడి తోటలు
- దిగాలు చెందుతున్న రైతులు
- వాతావరణంలో మార్పుతో పూతకు రాని మామిడి



ప్రభాతవార్త, సూర్యాపేట : ఆరుగాలం కష్టించి మామిడి తోటలు సాగు చేసిన రైతులకు ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి మామిడి తోటలను సాగు చేయగా వాతావరణ పరిస్థితులు అనుకూలించక దిగుబడి రాక నష్టపోయి అప్పులపాలవుతున్నారు. ఒక దశలో మామిడి తోటల సాగుకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఈ ఏడాది మామిడి తోటల రైతులను వెంటాడాయి. పరిస్థితులు అనుకూలించకపోవా అని ధైర్యం చేసి ముందుకు వచ్చిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. గత సంవత్సరం ఈదురుగాలులు, అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి రైతులు ఈ ఏడాది జనవరి పూర్త కావస్తున్నా మామిడి చెట్లకు పూత రాకపోవడంతో దిగాలు చెందుతున్నారు. పరిస్థితి ఏమిటా అని ఆందోళన చెందుతున్నారు. డిసెంబర్‌లోనే మామిడి చెట్లకు పూత రావాలి.

2వ పేజీలో...

# పూత పూయని మామిడి

మొదటి పేజీ తరువాయి

నేటికీ జాడ లేని పూతతో ఆలోచనలో పడ్డారు. ఒక వైపు వర్షాభావ పరిస్థితులు మరో వైపు పొగతో కూడిన మంచు కురవడం కారణంగా పూత పూయడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించగా వాతావరణంలో వచ్చిన మార్పు కారణంగా పూత పూయడం లేదని సమాధానం ఇస్తున్నారే తప్ప సమస్యకు పరిష్కార మార్గం దొరకడం లేదు. ప్రకృతి సిద్ధంగా రావాల్సిన పూతకు కూడా ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. అక్కడక్కడా పూత వచ్చినప్పటికీ పొగ మంచు కారణంగా రాలి కింద పడుతుండడంతో సమస్య మళ్లీ మొదటికి వస్తుంది. ఈ క్రమంలో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి మామిడి తోటలను కాంట్రాక్టుకు తీసుకున్న కాంట్రాక్టర్లు తల బాదుకుంటున్నారు. మామిడి దిగుబడి వచ్చినా రాకపోయినా చేసుకున్న ఒప్పందం ప్రకారం పైసలు చెల్లించాల్సిందే. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలించకపోవడంతో చేతులెత్తేసే పరిస్థితి నెలకొంది. ఎకరానికి రూ. 50 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు పేర్కొంటున్నారు. ఎన్నో వ్యయప్రయాసలకు లోనై పెట్టుబడి పెట్టగా పూత రాకపోగా తెగుళ్ల సోకడంతో రైతులు మరింత కుంగిపోతున్నారు. అదనంగా పెట్టుబడి పెట్టి తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ తెగుళ్ల అదుపులోకి రాకపోవడంతో అయోమయంలో పడ్డారు. ఆకుమచ్చ పురుగు, పేను బంక, ఆకు నల్లి తెగుళ్ల, మామిడి చెట్లకు సోకినట్లు రైతులు పేర్కొంటున్నారు. ఉద్యానవన శాఖ అధికారులను, సైంటిస్టులను సంప్రదించి తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ అదుపులోకి రావడం లేదు. ఇదే పరిస్థితి మరో నెల రోజుల పాటు కొనసాగితే మామిడి దిగుబడిపై రతులు ఆశలు వదులుకోవాల్సిందే. ఎకరానికి ఐదు నుండి పది టన్నులు మామిడి దిగుబడి కావాలి. ఇంత వరకు పూత పూయకపోవడం, మామిడి తోటలు తెగుళ్ల బారిన పడడం తదితర పరిస్థితులను గమనిస్తే దిగుబడి మరింత తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో పెట్టిన పెట్టుబడి పూడక అప్పులపాలు కాక తప్పదంటున్నారు. ముందుగా మామిడి చెట్లకు పూత వస్తేనే కాయలు కాసి ఆ తరువాత పండ్లు వచ్చే అవకాశం ఉంటుంది. పూతే పూయకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలి. క్రమక్రమంగా మామిడి తోటల సాగు విస్తీర్ణం తగ్గిపోతుంది. తీవ్ర నష్టాలు వస్తుండడంతో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. గత సంవత్సరం నష్టపోయిన మామిడి తోటల రైతులు చెట్లను నరికి వంట చెరకుగా వినియోగించారు. మామిడి తోటల స్థానంలో ప్రత్యామ్నాయంగా వరి తదితర పంటలను సాగు చేశారు. ఈ ఏడాది కూడా పరిస్థితులు అదే విధంగా ఉన్నాయి. ఒకవేళ కష్టించి పండించినప్పటికీ ప్రతి ఏటా మే మాసంలో ఈదురుగాలులు, అకాల వర్షాలు సహజంగా వస్తుంటాయి. ఈ నేపథ్యంలో మామిడి తోటల రైతులు తీవ్రంగా నష్టపోక తప్పదు. ముందస్తుగానే మామిడి తోటల రైతులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒక్కసారి మామిడి తోటలను కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్లు రెండవసారి ముందుకు రాని పరిస్థితి. ఇప్పటికే చాలా చోట్ల మామిడి తోటలను నరికి వంట చెరుకుగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మామిడి దిగుబడి తగ్గి వేసవిలో పచ్చడి మామిడి కాయలకు, పండ్లకు విపరీతంగా డిమాండ్ పెరుగుతుంది. ధర కూడా విపరీతంగా పలుకుతుంది. గత వేసవిలో కిలో మామిడి పండ్లు రూ. 100 వరకు ధర పలికింది. పరిస్థితులు ఇలానే కొనసాగితే ఈ ఏడాది కూడా ధరలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ఏది ఏమైనప్పటికీ మామిడి తోటల సాగు రైతులకు లాభసాటిగా ఉండడం లేదు. ప్రతి ఏటా రైతులు సంక్షోభంలో కూరుకుపోతున్నారు. ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి తెగుళ్ల నివారణకు సూచనలు ఇవ్వడంతో పాటు మామిడి దిగుబడికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు.

# ఎస్ఎంసి ఎన్నికల ప్రక్రియ షురూ!

మొదటి పేజీ తరువాయి

కరోనా కారణంగా ఆరు నెలలకొకసారి చొప్పున వాయిదా వేస్తూ ఇప్పటి వరకు పాత కమిటీలనే కొనసాగించింది. ఎట్టకేలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఎన్నికల నిర్వహణకు అధికారులు శ్రీకారం చుట్టారు. తల్లిదండ్రుల జాబితాలను ప్రదర్శించారు. ఈ నెల 22, 23న అభ్యంతరాలను స్వీకరిస్తారు. 24న తల్లిదండ్రుల తుది జాబితాను ప్రకటిస్తారు. 29న ఎన్నికలు జరగనున్నాయి. సూర్యాపేట జిల్లాలో 690 ప్రాథమిక, 78 ప్రాథమికోన్నత, 162 ఉన్నత, 18 కెజిబివిలు, 9 మోడల్ స్కూల్స్, ఒక ఉర్దూ పాఠశాల ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక, 126 ప్రాథమికోన్నత, 229 ఉన్నత, 27 కెజిబివి, 17 మోడల్ స్కూల్స్, ఒక ఉర్దూ పాఠశాల ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 481 ప్రాథమిక, 68 ప్రాథమికోన్నత, 163 ఉన్నత, 11 కెజిబివి, 7 మోడల్ స్కూల్స్, ఒక ఉర్దూ పాఠశాల ఉన్నాయి. ఈ పాఠశాలలన్నింటికి ఈ నెల 29న కొత్త కమిటీలు ఎన్నిక కానున్నాయి. ఈ మేరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధికారులు తల్లిదండ్రులకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. విధి విధానాల గురించి తెలియజేస్తున్నారు. పురుషులతో పాటు మహిళలకు కూడా ప్రాధాన్యత కల్పించడంతో వారికి కూడా ఎన్నికల నియమ నిబంధనలు తెలియజేస్తున్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికలు సజావుగా జరిగేందుకు నిబంధనల మేరకు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులతో పాటు ఆరుగురు ఎక్స్ అఫీషియో, ఇద్దరు కోఆప్షన్ సభ్యులు ఉంటారు. ఏది ఏమైనప్పటికీ ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పాఠశాలల అభివృద్ధికి మరింత మహర్దశ కలగనుంది.

# అర్హులైన పట్టభద్రులు ఓట్లు నమోదు చేయించుకోవాలి : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



మొదటి పేజీ తరువాయి

గత ఎన్నికలలో ఓటర్‌గా నమోదైనవారుకూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 01-11-2023కంటే (3)సంవత్సరాలకు ముందు అంటే 1.11.2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత చెందినవారు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. లోకల్ ప్రాంతంలో నివాసితులై ఉండాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గంకు సంబందించి దరఖాస్తులను ఆర్డీఓ ఆఫీస్, తహశీల్దార్ కార్యాలయం లలో స్వయంగా గాని లేదా సిఈఓతెలంగాణ.యన్ఐసి.ఇన్.వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ దరఖాస్తులను ఫిబ్రవరి 6వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు,ఫిబ్రవరి 24వ తేదీనాడు ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురించ నున్నట్లు తెలిపారు. అదేవిధంగా ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉన్నట్లయితే ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చి 14వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు.మార్చి 29 వరకు పరిశీలించి, ఏప్రిల్ 4వ తేదీన తుది జాబితా ప్రచురించ నున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 12832 ధరకాస్తులు వచ్చినట్లు ఆమె వివరించారు.మొత్తం గ్రాడ్యుయేట్ నియోజకవర్గం అన్నిజిల్లాలు కలిపి 77579 దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రత్యేక ఓటర్‌జాబితా ఓటర్ సవరణ 2024లో భాగంగా పార్లమెంట్‌కు జరుగనున్న సాధారణ ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు 18 సంవత్సరాలు నిండిన వారు జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈనెల 20, 21వ తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో జిల్లా వ్యాప్తంగా స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు, పోలింగ్ కేంద్రాలలో బి.ఎల్.ఓ లు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 8వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్, కలెక్టరేట్ ఎఓ మోతీలాల్, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఎలక్షన్స్ డిటి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపెయిన్ తనిఖీ చేసిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి యువతి, యువకులందరు ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు ఈ నెల 20,21 తేదీలలో జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం నల్గొండ పట్టణంలో ప్రగతి జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలు 116, 117, కాకతీయ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన 115 పోలింగ్ కేంద్రాలనందు ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వారిగా అర్హులైన నూతన ఓటర్లను గుర్తించాలని, 18 సంవత్సలు నిండిన యువతి,యువకులతో పాటు దివ్యాంగులు మరియు ట్రాన్స్జెండర్‌లను ఓటర్లుగా నమోదుచేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమం ద్వారా ఓటర్లకు వారి వివరాలలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడం జరుగుతుందని, బిఎల్ఓ లు ఇంటింటి సర్వే ద్వారా ఓటర్లను చైతన్యవంతులను చేయాలని, చనిపోయిన వారి వివరాలను జాబితా నుండి తొలగించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో బూత్ లెవెల్ అధికారులు అందుబాటు లో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి, తహశీల్దార్ శ్రీనివాస్,పాల్గొన్నారు.

# ఈనెల 30న చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్‌పై అవిశ్వాసం



నేరేడుచర్లటౌన్ జనవరి 20 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్‌పై ఈనెల 30న అవిశ్వాస సమావేశాన్ని నిర్వహించాలని జిల్లా సహకార సంఘం అధికారి శ్రీధర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సహకారసంఘంలో మొత్తం 13మంది డైరెక్టర్లు ఉండగా 1వ వార్డు డైరెక్టర్ కొండ పిచ చ్చయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో 12 మంది డైరెక్టర్లు ఉండగా 10మంది డైరెక్టర్లు ఈనెల 8న చైర్మన్‌పై అవిశ్వాసం కోసం సమావేశమై తీర్మానం చేసుకొని జిల్లా కలెక్టర్‌కు, జిల్లా సహకారసంఘం అధికారికి దరఖాస్తు చేసుకోగా జిల్లా సహకార సంఘం అధికారి శ్రీధర్‌బాబు ఈనెల 30న అవిశ్వాస సమావేశం ఏర్పాటు కోసం ఈనెల 12న ఉత్తర్వులు జారీ చేశారు.



## యస్‌పిఆర్ విద్యార్థుల ప్రతిభ

**నకిరేకల్, జనవరి 20,(ప్రభాతవార్త)**




ఇటీవల నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ మరియు ఇంటర్నేషనల్ మాథ్యమెటిక్స్ ఒలంపియాడ్ పరీక్షలలో 17మంది విద్యార్థులు గోల్డ్‌మెడల్స్, ఫైనల్ లెవల్‌కు అర్హత సాధించారని, అదేవిధంగా 40మంది విద్యార్థులు సర్టిఫికెట్లు, షీల్డ్స్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బి.కన్నయ్యగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను కరస్పాండెంట్ కన్నయ్యగౌడ్‌తోపాటు పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, పాఠశాల విజినరీ శ్రీపతిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ తదితరులు అభినందించారు.

## వేంపాడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**నిడమనూరు, జనవరి 20, (ప్రభాతవార్త):**



నిడమనూరు మండలం వేంపాడు గ్రామంలో వృద్ధులకు, వితంతువులకు, నిరుపేదలకు సీసీఎం, షోలవ్ సంస్థ అధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేంపాడు సర్పంచ్ అర్వ స్వాతి అశోక్‌యాదవ్, స్పాన్సర్స్ ఎస్తేర్, రాంపోగు, డాక్టర్ రెవ్. విక్టోర్, జాన్సన్, రవికిరణ్, గదలయ, సీసీఎం షోలవ్ జనరల్ డైరెక్టర్ కెమూయేల్, సిలుముల బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ద్రాక్షావల్లి, కెమూయేల్, లావణ్య జాన్సన్ శుభాలు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం

**తిరుమలగిరి సాగర్, జనవరి 20, (ప్రభాతవార్త):**



తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన మునగాల జానకిరాములు మృతి చెందగా అయన కుటుంబానికి పగడాల సైదులుయాదవ్ రూ. 10 వేల ఆర్థిక సహాయం చేశాడు. శనివారం అయన పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సైదులు యాదవ్ మాట్లాడుతూ తిరుమలగిరి గ్రామ ప్రజలకు ఏమైన ఆపద వస్తే తనవంతు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అయన వెంట బత్తుల సత్యనారాయణ, గుంటోజు వాసుదేవాచారి, బుయ్య సైదులు, ఓబులునేని సురేష్ తదితరులు ఉన్నారు.

## నేడు కట్టంగూర్‌లో పక్ష ఏకాదశి మహాయజ్ఞం

**కట్టంగూర్,జనవరి 20,(ప్రభాతవార్త)**

లోక కల్యాణం కోసం స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంలో చేపట్టిన వార్షిక శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఈనెల 21వతేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు చతుర్దశ (15వ) లక్ష్మీనారాయణ స్వామి ఏకాదశ యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్‌శర్మ తెలిపారు. హోమ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. హోమం మీద కూర్చునేందుకు ఆసక్తి గల భక్తులు తనను సంప్రదించాలని కోరారు.



**అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు :**

అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఈనెల 22న సోమవారం స్థానిక లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో శ్రీశ్రీసీతారామచంద్రస్వామి వారికి అభిషేకాలతోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం స్వామి వారిని ఊరేగింపు శోభాయాత్ర నిర్వహించబడునని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ తెలిపారు.

## ఆడపిల్లలు అన్నిరంగాల్లో ముందుండాలి

**డిండి, జనవరి 20,(ప్రభాతవార్త)**

ఆడపిల్లలు అన్నిరంగాల్లో ముందుండాలని మండల తహశీల్దార్ తిరుపతయ్య పేర్కొన్నారు. శనివారం డిండి జడ్పీహైస్కూల్,ప్రయిమరీ స్కూల్, కస్తూరి భా పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో...బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన తహశీల్దార్ తిరుపతయ్య మాట్లాడుతూ మహిళల అక్షరాస్యతను పెంచాలని, ఆడ పిల్లలను రక్షించాలని, వారికి విద్యతోనే అన్నిరకాలుగా మేలు చేకూరుతుందని, 18సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని సూచించారు. ప్రభుత్వం మహిళ విద్యాభ్యాసం కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిఒ జాన్‌అబ్రహం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కల్లు



రేణుక, ప్రధానోపాధ్యాయురాలు పెంటావతి,పిఎస్ హెచ్ఎం సత్యనారాయణ, కెజిబివి ప్రిన్సిపాల్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు లావణ్య, చంద్రకళ, సత్యవాణి, మంగమ్మ, ఆశావర్కర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన,జైలు తప్పదు

**ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతోపాటు జైలు శిక్ష తప్పదని ట్రాఫిక్ సిఐ బి.డానియల్ కుమార్ హెచ్చరించారు.శనివారం నాడు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 34 మందిని ఏఈఅఒ కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వీరిలో ఒకరికి అయిదు రోజులు జైలు, ఒకరికి రెండు రోజులు జైలు మిగతా నలుగురికి ఒకరోజు జైలు మిగిలిన 28 మంది వ్యక్తులకు 30వేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐతో పాటు, ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.



## వికాస భారత్ సంకల్పయాత్ర

**తిరుమలగిరి సాగర్, జనవరి 20, (ప్రభాతవార్త):**




తిరుమలగిరి మండలంలోని వికాస భారత్ సంకల్పయాత్రలో భాగంగా మేగ్యాతండా, నేతాపురం గ్రామంలో ముకుందాపురం యూబీఐ బ్యాంక్ అధ్వర్యంలో తెలంగాణలో నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన పథకాలను ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రజలకు వివరించారు. శనివారం ఈ సంకల్పయాత్రలో భాగంగా 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నేతాపురంలో హెల్త్ వెల్నెస్ సెంటర్ అధ్వర్యంలో మెగా హెల్త్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రియాంక, సిబ్బంది అక్బర్, ఎంఎల్‌హెచ్‌పీ అర్. మౌనిక, ఏఎన్ఎం కె. సరిత, ఆశ పి. పద్మ పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్యశిబిరం

**కట్టంగూర్, జనవరి 20,ప్రభాతవార్త**

మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని గంగదేవి గూడెంలో కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రివర్ నిమ్స్ ఆసుపత్రి నల్లగొండ వారి సహకారంతో ఈనెల 21వ తేదీ ఆదివారం ఉదయం ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంపును నిర్వహించనున్నట్లు కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఐఆర్‌డిఎస్ చైర్మన్ వి.రమేష్, చైర్మన్ చెవుగోని సైదమ్మలు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపును నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభిస్తారని, ముఖ్య అతిథిగా నాబార్డు డిడిఎం యం.వినయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో అన్నిరకాల జబ్బులకు సంబంధించిన వైద్యసేవలు, మందుల ను ఉచితంగా అందజేస్తారని తెలిపారు. అదేవిధంగా బిపి, ఈసిజి, జిఆర్‌బిఎస్ పరీక్షలను ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client **SRI SHIRIPRAGADA VENU GOPAL RAO** had filed the suit with O.S.No. 357 of 2023 on the file of the Hon'ble Principal Junior Civil Judge, Devarakonda for Partition, Separate Possession and Declaration against Yerrabati Ramadevi and 6 others with regard to the Suit Schedule Property Part-I i.e., Agriculture Land admeasuring Ac.20.18 Gts in Sy.No.1044 forming part of a single compact piece of land situated at Indurthy Revenue Village, Marriguda Mndal, Nalgonda District and bounded on North: Road, South: Land of Giri Narsimha, East: Land of Markala Maaramma and West: Land of Yadagiri Reddy Brothers and others and Suit Schedule Property Part-II i.e., Agriculture Land admeasuring Ac.12.11 Gts in Sy.No.406 (Ac.2.21 Gts), in Sy.No.412 (Ac.1.29 Gts), in Sy.No.413 (Ac.1.35 Gts), in Sy.No.414 (Ac.1.24 Gts), in Sy.No.977 (Ac.0.31 Gts), in Sy.No.425 (Ac.1.35 Gts), in Sy.No.461 (Ac.1.06 Gts), in Sy.No.981 (Ac.0.30 Gts), forming part of a single compact piece of land situated at Inudurthy Revenue Village, Marriguda Mndal, Nalgonda District and bounded on North: Land of Krupa Chary, South: Land of Singam Satya, East: Land of Main Road and West: Land of Ramaswamy. Along with the said suit my client had also filed I.A.No.322 of 2023 seeking to restrain the Respondents/ Defendants Yerrabati Ramadevi and 6 others from alienating or otherwise encumbering the property and the Hon'ble Court was pleased to grant injunction orders against them and the suit is still pending for adjudication.

That being so it is reliably learnt by my clients as the Respondents/Defendants of the above suit is making hectic efforts to alienate the Schedule Property suppressing the factum of pendency of suit. As such the general public are hereby cautioned not to make any negotiations with regard to schedule property with the above said Yerrabati Ramadevi, Giri Narasimha,Giri Krishnaveni, Grande Madhu sudhan rao or their agents as the matter is sub-judiced before the Hon'ble Principal Junior Civil Judge, Devarakonda in O.S.No. 357 of 2023. Even after this Notice if any person or persons proceeds for the same, they will be doing so at their own risk and consequences. Hence, this public notice.

**Sd/- DASARI SRINIVAS YADAV**
**Advocate**
Flat No.301, 3rd Floor, Siri Constructions,
Near R.R.Court, L.B.Nagar, Hyderabad.
**Phone: 9951866916**

# రహదారి భద్రత ప్రతి ఒక్కరి భాద్యత

కోదాడ రూరల్, జనవరి 20 ప్రభాతవార్త

రహదారి భద్రత ప్రతి ఒక్కరి భాద్యత అని హైద్రాబాద్ ఆర్‌టివో రాచకొండ బాబు అన్నారు. వాహనాలను నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నియంత్రించ వచ్చన్నారు. ముందుగా బయలుదేరు క్షేమంగా గమ్యం చేరు అనే నినాదంతో ఈ ఏడాది చేపట్టిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కోదాడ ఆర్‌టివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కానిస్టేబుళ్ళ, విద్యార్థులు, డ్రైవర్లు, వాహనదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌టివో రాచకొండ బాబు మాట్లాడుతూ పరిమితికి మించిన వేగంతో వాహనాలను నడపరాదని సూచించారు. మద్యం తాగి నడపడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఓవర్ టేక్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ ఉల్లంఘనలతోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలస్యంగా బయలుదేరి వేగంగా బండి నడిపి ప్రమాదాలకు గురి కావడం కంటే ముందుగా



బయలుదేరి క్షేమంగా గమ్యానికి చేరుకోవడం ముఖ్యమన్నారు. ఫిబ్రవరి 14 వరకు కొనసాగనున్న రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులు, డ్రైవర్లు, విద్యా సంస్థల ప్రతినిధులు, ఇతర అన్ని వర్గాలకు చెందిన వాహనదారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందిస్తామన్నారు.

## నూతన ఓటర్ల నమోదుపై దృష్టిసారించాలి

నడిగూడెం, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని వల్లాపురం గ్రామంలో శనివారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జి, నూతన బూత్ కమిటీ అధ్యక్షుల నియామకం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు దున్నా సతీష్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో నూతన ఓటర్ల నమోదుపై దృష్టిసారించాలన్నారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ తుది గడువు కావడంతో గ్రామాల్లో పట్టభద్రులను కలిసి ఓటు వేసేలా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు తెలియ



జేయాలన్నారు. లోకసభ ఎన్నికలు సమీపిస్తుండడంతో సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి, నాయకులు సూకపంగు గురవయ్య, పరబ్రహ్మాచారి, వట్టికూటి పాపయ్య, శక్తి కేంద్ర ఇంచార్జి కేశగాని వీరయ్య, అధ్యక్షులు వట్టికూటి నాగమణి, సైదిరెడ్డి, వీరబాబు పాల్గొన్నారు.

## స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

కోదాడ రూరల్, జనవరి 20 ప్రభాతవార్త



అయోధ్యలో శ్రీరాముడి ప్రతిష్ఠ సందర్భంగా ట్రస్టు ఆధ్వర్యంలో వారం రోజుల పాటు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం ఐదవ రోజు దాతలు, ట్రస్టు ప్రధాన కార్యదర్శి, కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ నీలా సత్యనారాయణ దంపతుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా 250 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు గౌరవ అధ్యక్షులు నాగుబండి రంగా, అధ్యక్షులు గాధంశెట్టి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ యాదా సుధాకర్, రాయపూడి వెంకటనారాయణ, ట్రస్టు సభ్యులు పుల్లఖండం సాంబశివరావు, బండారు శ్రీనివాసరావు, గుడుగుంట్ల సాయి, పైడిమర్రి రామరావు, వెంపటి ప్రసాద్, దేవరశెట్టి శంకర్, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కమిటీలు

నడిగూడెం, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలో నేటి నుండి మూడు రోజుల పాటు గ్రామ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతు కూరి వెంకటరెడ్డి తెలిపారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి కమిటీ సభ్యుల ద్వారా మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి అందజేస్తే నిధుల మంజూరు చేయిస్తారన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు కూడా కమిటీలను వేయనున్నట్లు ఆయన తెలిపారు. గ్యారెంటీలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు.

## రాష్ట్ర స్థాయి క్విజ్‌లో కోదాడ విద్యార్థుల ప్రతిభ

కోదాడ రూరల్, జనవరి 20 ప్రభాతవార్త

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సారధ్యంలో గ్రే క్యాప్స్ క్విజ్ సంస్థ శనివారం హైద్రాబాద్ కింగ్ కోఠిలోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియం నందు యాస్పిరేషన్స్ క్విజ్ - 2024 నిర్వహించారు. 5వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులు క్విజ్‌కు అర్హులు. రాష్ట్రంలో 90 పాఠశాలల నుండి 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తేజ విద్యాలయం నుండి 8వ తరగతి విద్యార్థులు దేవరపల్లి సునందువర్దన్‌రెడ్డి, నోముల సృజన్‌గుప్త జట్టు 425 పాయింట్లతో విజేతగా నిలిచారు. ఒబుల్‌రెడ్డి పాఠశాల 125 పాయింట్లతో ద్వితీయ స్థానం సాధించారు. అస్సామీ క్విజ్ మాస్టర్ మహ్మద్ తారీఖ్ దీనిని నిర్వహించారు. సిద్దార్ధ చటర్జీ హెచ్‌డిఎఫ్‌సి రీజనల్ బిజినెస్ హెడ్ విజేతలకు రూ. 50 వేలు బహుమతి చెక్‌ను సర్టిఫికెట్‌ను ప్రధానం చేశారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి అభినందించారు.




## తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

మునగాల, జనవరి 20 ప్రభాతవార్త

రైతులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ పేర్కొన్నారు. రైతుబంధు అడిగే రైతులను చెప్పుతో కొట్టాలంటూ అసభ్యకర వ్యాఖ్యలు చేయడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతుల పట్ల, దేశానికి వెన్నుముక అయిన రైతుల పట్ల ఇలాంటి అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. జర్నలిస్టు ముసుగులో అక్రమంగా అక్రమ ఆస్తులు సంపాదించి, రైతులను అవమానించిన తీన్మార్ మల్లన్నను రాజకీయ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీ అయిన రూ. 2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

కోదాడ రూరల్, జనవరి 20 ప్రభాతవార్త



పట్టణంలోని సిసి రెడ్డి పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో శనివారం జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించినట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశం పొందేందుకు ప్రస్తుత విద్యా సంవత్సరం ఐదవ తరగతిలో ఉండి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించారు. బాలికల ఉన్నత పాఠశాలలో 201 మంది విద్యార్థులకు గాను 37 మంది గైర్హాజరు కాగా 164 మంది హాజరయ్యారు. అలాగే సెయింట్ జోసెఫ్ సిసి రెడ్డి పాఠశాలలో 216 మంద విద్యార్థులకు గాను 36 మంది హాజరు కాగా 180 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్లు పరిశీలించినట్లు తెలిపారు.

## అభివృద్ధి పనుల ప్రణాళికలను అందజేయాలి

నడిగూడెం, జనవరి 20 ప్రభాతవార్త



2024-25 సంవత్సరానికి గాను గ్రామపంచాయితీ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఈ నెల 25లోపు అందజేయాలని మండల ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఏ ఏ పనులు చేపట్టాలో ముందుగానే ప్రణాళికను సిద్ధం చేసుకుని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు అందజేయాలన్నారు. ప్రధానంగా ప్రజల అవసరాలకు ఉపయోగపడే, సౌకర్యాలను కల్పించే పనులకు ప్రాధాన్యత ఇవ్వా లన్నారు. పనులు మంజూరు కాగానే కార్యాచరణను ప్రారంభించా లన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమామాలిని, ఎంపిడివో సయ్యద్ ఇమామ్, అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి

నడిగూడెం, జనవరి 20 ప్రభాతవార్త



మండలంలోని తెల్లబెల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల-1లో శనివారం పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ప్రధానోపాధ్యాయులు సిహెచ్. భిక్షం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేటట్లు చూడాలన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు ముందుకు రావాలన్నారు. విద్యార్థుల సంఖ్య పెరిగితేనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పథంలో కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి నందిగామ రామారావు, ఎస్ఎంసి సభ్యులు నాగరాజు, సైదులు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ పరీక్షలో మాస్ కాపియింగ్ జరిగినట్లు ప్రచారం

.....ఇన్విజిలేటర్లే సూత్రదారులుగా ఉన్నట్లు సమాచారం

....పరీక్ష ప్రారంభం కొద్దిసేపటికే బయటి వ్యక్తులు వచ్చి కొద్దిమంది విద్యార్థులకు చిట్టీలను అందించారని కష్టపడి చదివిన విద్యార్థుల ఆవేధన

..పరీక్ష రద్దు చేయాలని అన్యాయం జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణ

... ఈ విషయంపై ఎంఈవోకు వినతి

*దేవరకొండ,20జనవరి,ప్రభాతవార్త:*

తమ పిల్లలు కష్టపడి చదివి ప్రవేశ పరీక్షలలో ర్యాంకులు సాధించి సీటు పొంది మంచి చదువులు చదవాలనే తపన నిరుపేద తల్లిదండ్రుల్లో ఓ కల..ఇదే దిశగా 6వ తరగతి చదవడానికి జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు ఫీజు చెల్లించి ధరఖాస్తు చేశారు. కానీ కొంతమంది స్వార్థంతో డబ్బులతో ప్రవేశ పరీక్ష పేపర్‌ను లీక్ చేసి జవాబు పత్రాలను ప్రవేశ పరీక్షా కేంద్రాలలో సిబ్బంది సహకారంతో మాస్ కాపియింగ్ జరిపి చూసి రాయనియ్యడం అలవాటు చేయడంతో మిగతా విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. శనివారం దేవరకొండ పట్టణంలో ప్రభుత్వం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష జరిగింది.ఈ పరీక్ష కేంద్రంలో 8గదులలో పరీక్ష ప్రారంభం అయిన కొద్ది సేపటికే రూం నెంబర్ 1లో ఓ వ్యక్తి వచ్చి ఇన్విజిలేటర్‌కు ప్రశ్నలకు సంబందించిన జవాబు పత్రం అందించి బయటికి వెళ్లినట్లు సమాచారం.దీనికి ఇన్విజిలేటర్ ప్రధాన సూత్రధారి



కావడంతోపాటు పరీక్ష కేంద్రంలో పలువురు సిబ్బంది సహకరించారని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు అదేవిదంగా రూమ్ నెంబర్ 5లో ఇదే తంతంగం జరిగినట్లు సమాచారం.తక్షణమే పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అన్యాయం జరిగిన విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు స్థానిక ఎంఈవోకు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాల్సిన విద్యాశాఖ అధికారులు పట్టనట్లుగా వ్యవహరించడంతో పరీక్షల తీరుమారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది విద్యార్థులను ఎందుకు చూసి రాయనిస్తున్నారు..మరికొందరిని ఎందుకు చూసి రాయనివ్వడంలేదు ఇలాంటి గందరగోళ పరిస్థితులు దేవరకొండలో బయట పడ్డాయి.అధికారులే పరీక్షలను చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని, పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలి

*నార్కట్‌పల్లి, జనవరి 20 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.శనివారం మండలంలోని పోలింగ్ స్టేషనల్లలో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ డే ను ఆయర అకస్మాత్తుగా తనిఖ చేసి దరఖాస్తుల నమోదుకు సంబందించి బిఎల్ఓలకు తగు సూచనలు చేశారు.మండలంలోని యల్లారెడ్డిగూడెం 165,166,167, నార్కట్‌పల్లి 144,145,16,148 పోలింగ్ స్టేషన్లను ఆయన తనిఖీ చేశారు.మాన్యువల్‌గా వచ్చిన దరఖాస్తులను బిఎల్ఓ ఆప్ ద్వారా ప్రాసెస్ చేయాలని తెలిపారు.అదేవిధంగా ఇప్పటివరకుఅందిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏ.వెంకయ్య, ఎంపిడిఓ యాదగిరి , తహశిల్దార్ పద్మ, ఎంపిఓ సత్యనారాయణ, ఆర్ఐ తరుణ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలి: మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

*మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త*

సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ అయకట్టులో బోర్ బావులు, చెరువుల కింద 30శాతం వరిసాగు చేశారని, భూగర్భజలాలు అడుగంటి పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌లో 524 అడుగుల నీటిమట్టం ఉందని, అందులో 15 టీఎంసిల నీటిని వాడుకునే అవకాశం ఉంటుం దన్నారు. భవిష్యత్‌లో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. నీటి విడుదలపై ప్రభుత్వం స్పందించకపోతే రైతులను సమీకరించి ఎద్ద ఎత్తున అందోళన చేస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్రకమిటి



సభ్యులు డబ్బీకార్ మల్లేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రాంమూర్తి, ఎండి అంజాద్, గుణగంటి రామచంద్ర, వీరాచారి, రామ్మూర్తి, రామారావు, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

**– సీడీపీవో పద్మావతి**

*తిరుమలగిరి సాగర్, జనవరి 20, ప్రభాతవార్త:*

బాల్య వివాహాలను అరికట్టాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. శనివారం ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలోని తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో సీడీపీవో అధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావో, డీహెచ్ అండ్ డబ్ల్యుఈ మహిళా సాధికారత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో మహిళా సాధికారత సాధించాలంటే జన నిష్పత్తి, లింగ వివక్షత, బాల్య వివాహాలు, బాల్య కార్మిక, బాలికలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు, బాలికల అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. బాలికలు చదువుకొని అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. అదేవిధంగా బాలకలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మినారాయణ, క్లస్టర్ కో అర్డినేటర్స్, సంఘబంధ అధ్యక్షులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ మంత్రిని కలిసిన మండల నాయకులు

*నార్కట్‌పల్లి, జనవరి 20 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండల అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని మండల నాయకులు కోరారు.శనివారం సచివాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా ఆయన చాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు మరిన్ని నిధులను మంజూరు చేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. ఆయనను కలిసిన వారిలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సిలివేరు గిరి, సామ కొండల్ రెడ్డి, గోసుల భద్రాచలం, జాల సైదులు, తెలుసూరి నర్సింహ్మా, రాములు, సైదులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ భీమా చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

*వలిగొండ, ప్రభాతవార్త :*



మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బండ అంజయ్య,జంగమ్మ దంపతులు విద్యుత్‌ఘాతానికి గురై మృతిచెందాడు. మృతుడు బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వాన్ని పొంది ఉండడంతో బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం పొంది ఉండడంతో ఇరువురికి రూ.2లక్షలు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా శనివారం మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి మృతుల కుటుంబాలకు భీమా చెక్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మొగిళ్ళ శ్రీనివాస్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డీ.సలీం, గ్రామ శాఖ అధ్యక్షుడు బర్ల నాగార్జున, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎల్లంకి స్వామి, రేఖ లక్ష్మయ్య, వంగాల వెంకన్న, బర్ల క్రిష్ణ, బీరప్ప, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై అవగాహన

*చిట్యాల రూరల్ జనవరి 20 ప్రభాతవార్త*



బెటి బచావో బేటి పఢావో కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని వెలిమినేడు, వేంబావి గ్రామాలలోని అంగన్‌వాడి కేంద్రాలలో శనివారం మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.లింగవివక్షత, మహిళా చట్టాలు, అక్షరాస్యత, ఆహార భద్రత, పిల్లల పోసణ వంటి అంశాలపై గర్భిణీలకు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు.వెలిమినేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు ఆటల పోటీలను నిర్వహించారు.అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రోజ, పారిజాత, ఎంఎల్‌హెచ్‌పి సుజిత, హెచ్‌ఎం అరుణ, ఇంచార్జి హెచ్‌ఎం శివకుమార్,వ్యాయామ ఉపాధ్యాయుడు బాలరాజు, ఏఎన్‌ఎం స్వరాజ్యం, విఓఏ ఉమ, అంగన్‌వాడి టీచర్లు రేణుక, అండాలు, పద్మ, సునిత, ధనలక్ష్మి, ఆశాకార్యకర్త లక్ష్మి, ఆయా లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించాలి

**–ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ ఖుర్షీద్‌పాషా**

**ఆలేరు, ప్రభాతవార్త ::**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించాలని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ ఖుర్షీద్‌పాషా అన్నారు. శనివారం ఆలేరులో జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన ప్రభుత్వంలో జర్నలిస్టులందరికి హెల్త్‌కార్డులు అందజేయాలని, కేంద్రంతో మాట్లాడి రైల్వేలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కొరుటూరి ఉపేందర్, ఉపాధ్యక్షులు మోరిగాడి మహేష్, కూళ్ళ సిద్దులు, కోశాధికారి సిరిగిరి స్వామి, సహాయ కార్యదర్శులు యెలగల కుమారస్వామి, పోతుగంటి సంపత్, సభ్యులు పీ.మాధవరెడ్డి, సామల సిద్దులు, చింతకింది వెంకటేష్, ఎం.డీ.జహంగీర్, ఎర్రోజు రాజు, బోడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 29న పాఠశాల యాజమాన్య కమిటి ఎన్నికల నిర్వహణ

..ఎంఈవో రాములు నాయక్

**నూతనకల్,20జనవరి,ప్రభాతవార్త:**



ఈనెల 29న పాఠశాల యాజమాన్య కమిటి ఎన్నికలను నిర్వహించ నున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల నోటీ సులు విడుదల చేసి మాట్లాడారు. మండల పరిధిలోని ఆయా గ్రామా లలో పాఠశాల కమిటీ ఎన్నికలను నిర్వహించనున్నట్లు ,ప్రతి తరగతినుండి ముగ్గురు సభ్యులను చైర్మన్,వైస్ చైర్మన్, ఎక్స్ అఫీసియో సభ్యులను , కోఆప్టేట్ సభ్యులను ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాలల్లో సంబందింత విద్యార్థుల జాబితాలను విడుదల చేసి ఆ తరువాత జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి, తుది జాబితాను విడుదల చేసిన అనంతరం ఎస్ఎంసి ఎన్నికల నిర్వహణ చేపట్టి ,తొలి సమావేశం నిర్వహించాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు ఎంఈవో తెలిపారు.

## ట్రైబల్ ఎంప్లాయిస్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**పెనపహాడ్,20జనవరి,ప్రభాతవార్త:**



మండలంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట టిబిఈఎస్ఎస్ ఉద్యోగల సంఘం క్యాలెండర్, స్టికర్‌ను సీఈవో సురేష్ చేతులమీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ సంఘం ఉద్యోగులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించు కోవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిఈఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు అజయ్ నాయక్, ఇంచార్జ్ ఎంపిడివో బాణాల శ్రీనివాస్, ఎంపివో నరేష్, ఎంఈవో నకరకంటి రవి, పంచాయతీరాజ్ ఏఈ గోపి ఏవో కృష్ణ, సందీప్, ఎపివో రవి, ఏఈవో మనోజ్, పంచాయతీ కార్యదర్శులు రమేష్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

....టిఎల్‌పి జిల్లా అధ్యక్షులు ఎండి రఫీ

**చండూరు,20జనవరి,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 16/1లోని పట్టాదారునిపై దురుసుగా ప్రవర్తించిన తహసీల్దార్‌పై చర్యలు తీసు కోవాలని తెలంగాణ లేబర్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి.రఫీ డిమాండ్ చేశారు. కబ్జా చేశారనే ఫిర్యాదుతో పట్టాదారునికి ఎలాంటి నోటీసులుకానీ, ముందస్తు సమాచారం గానీ ఇవ్వకుండా ప్రైవేట్ వ్యక్తులతో కలిసి వచ్చి భయ భ్రాంతులకు గురి చేయడం సరి కాదన్నారు ఈయనపై ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు రఫీ తెలిపారు.

## బిజెపి స్వచ్ఛ అభియాన్

**నడిగూడెం, జనవరి 20 ప్రభాతవార్త ;** మండలంలోని వల్లాపురం గ్రామంలో శనివారం బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ అభియాన్ కార్య క్రమం నిర్వహించారు. ఆంజనేయస్వామి దేవాలయంలో పరిసరాలను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని, గ్రామ వీధుల్లో చెత్తచెదారం లేకుండా చూడాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉన్నత ఆశయంతో స్వచ్ఛ అభియాన్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు బండారు శోభా రాణి, నాయకులు పాల్గొన్నారు.



## దళిత బంధు పథకం ఉన్నట్లా? లేనట్లా?

**మర్రిగూడ, జనవరి 20 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో దళిత వర్గాల అభివృద్ధికై ఆర్థికంగా తరతరాలుగా చితికిపోయిన దళిత సామాజిక వర్గం కోసం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రతిష్టాత్మకంగా దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని నామాపురం ఎంపిటిసి ఊరుపక్క సరిత నాగేష్ అన్నారు. ఈ పథకం దళిత కుటుంబాల్లో వెలుగులు విరజిల్లిందన్నారు. రాష్ట్రంలో రెండు విడతలుగా దళిత బంధు స్కీమును అమలు చేశారు. స్కీంలో లబ్దిదారులకు వారి యొక్క ఫండ్‌ను రిలీజ్ చేసి ఫ్రీజ్ చేసిన అకౌంట్‌లను జిల్లా కలెక్టర్ ద్వారా లబ్దిదారులకు అమౌంట్ రిలీజ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రత్నవరంలో వైద్య శిబిరం

**నడిగూడెం, జనవరి 20 ప్రభాతవార్త**



మండలంలోని రత్నవరం గ్రామంలో లేబర్ కార్డు కలిగిన సిఎస్‌సి హెల్త్ కేర్ జిల్లా కోఆర్డినేటర్ చల్లా తారక్, రాకేష్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సీఎస్‌సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఉచితంగా 52 రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, భూపాల్‌రెడ్డి, నర్సింహరావు, గోపి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కరెంట్ బ్రహ్మం మృతి

**మునగాల, జనవరి 20 ప్రభాతవార్త**



గుండెపోటుతో కరెంట బ్రహ్మం మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన బంగారు బ్రహ్మం విద్యుత్ శాఖలో పనిచేస్తూ కరెంట్ బ్రహ్మంగా ప్రాచుర్యం పొందారు. మండలంలోని కలకోవ, నేలమర్రి గ్రామాల్లో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు, ఆదరాభిమానాలు చూరగొన్నారు. ఇంటి పేరుతో కాకుండా కరెంట్ బ్రహ్మంగా ప్రాచుర్యం పొందిన బ్రహ్మం మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, బంధుమిత్రులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నల్లపాటి శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ, కొప్పుల జైపాల్‌రెడ్డి, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, యుగంధర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, జానకిరెడ్డి, చిల్లంచర్ల ప్రభాకర్, హరికిషన్ తదితరులు సంతాపం తెలిపారు.

## ర్యాలీని విజయవంతం చేయాలి



**మునగాల, జనవరి 20 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 26న కోదాడలో జరుగు ట్రాక్టర్, సైకిల్ మోటార్ల ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత ఎని్నకలకు స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం వరి ధాన్యానికి కి్వంటాలుకు రూ. 3500 ఇస్తామనపి చెప్పి, నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అమలు చేయలేదన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతులను ముంచాలనే ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక చట్టాలు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక చట్టాలతో వ్యవసాయ కూలీల జాతీయ ఉపాధి హామీ పథకంలో కోతలు విధించి పని దినాలు తగ్గించిందన్నారు. కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఈ

## వ్యవసాయాధికారుల క్షేత్ర పరిశీలన

**మునగాల, జనవరి 20 ప్రభాతవార్త**



కోదాడ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు టి. వాసు శనివారం మండలంలో క్షేత్ర స్థాయిలో వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సాగు చేసిన వరి పొలాలను పరిశీలించి కాండం తొలుచు పురుగు ఉధృతిని గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాండం తొలుచు పురుగు నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. అదే విధంగా వరి సాగులో జింకు లోపంగా అధికంగా ఉందని రైతులకు సూచించారు. యూరియాను ఎకరానికి 20 కెజిల చొప్పున మూడు దఫాలుగా వేయాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయధికారి బి. అనిల్‌కుమార్, వ్యవసాయ విస్తరణాధికారులు ఉప్పయ్య, ముస్తఫా, నాగు, రైతులు ఉన్నారు.

## బిటి రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు

**అనంతగిరి, జనవరి 20 ప్రభాతవార్త**



కోదాడ నుండి అనంతగిరి మండలం వాయిసింగారం వరకు గల 6.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ. 2.20 కోట్లు నిధులను ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి మంజూరు చేసినట్లు ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా స్పందించి నిధుల మంజూరు చేస్తునట్లు తెలిపారు. సంవత్సర కాలంగా రోడ్డు నిర్మాణంలో భాగంగా మెటల్ వేసి తారు వేయకపోవడంతో ప్రయాణీకులు, వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన పిఆర్‌వో డిఇ, ఏఈలతో కలిసి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని కలిసి బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా స్పందించి కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వారం, పది రోజుల్లో మాట్లాడి రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## జాతీయ బాలికా దినోత్సవ ర్యాలీ

**మర్రిగూడ, జనవరి 20 ప్రభాతవార్త**



జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం మండల పరిధిలోని భట్లపల్లి, మర్రిగూడ అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులతో బేటీ బచావో - బేటీ పడావో ర్యాలీ నిర్వహించారు. సమాజంలో బాలికల సంరక్షణ, ఆరోగ్యం, పోషకాహార పంపిణీ, బాలికా విద్య, సామాజిక ఎదుగుదల తదితర అంశాలను గురించి నినాదాలు చేస్తూ గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల సంరక్షణకు చేపట్టి అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సునీత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యశోద, టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తండ్రి మందలించడంతో యువకుని ఆత్మహత్య

**కోదాడ రూరల్, జనవరి 20 ప్రభాతవార్త ;** తండ్రి మందలించడంతో కుమారుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పల్లా నరసింహారావు కుమారుడు విజయ్‌కుమార్(19) అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతున్నట్లు తెలిపారు. తండ్రికి తెలియకుండా తన స్నేహితునికి రూ. 10 వేలు అప్పుగా ఇవ్వడంతో విషయం తెలిసిన తండ్రి కుమారుడిని మందలించినట్లు తెలిపారు. దీంతో మనస్తాపానికి గురైన విజయ్ ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందినట్లు వారు తెలిపారు. తండ్రి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు.

## జనవరి 22న సెలవు ప్రకటించాలి

-ప్రదీప్‌కుమార్

చింతపల్లి, ప్రభాతవార్త :



ఈ నెల 22న అయోధ్యలోని రామమందిరంలో శ్రీబాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట చేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలని చింతపల్లి మండల బజరంగళ్‌దళ్ కన్వీనర్ సోమరాజు ప్రదీప్‌కుమార్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. 500 సంవత్సరాలుగా కోట్లాది మంది హిందువులు అయోధ్యలో రామమందిరం నిర్మాణం చేపట్టి రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేయాలని ఎదురు చూశారని, ఈ నెల 22న శుభ గడియలు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా విద్యాసంస్థలు, అదేవిధంగా చికెన్,మటన్, చేపలు, తదితర మాంసాహారాలతో పాటు మద్యానికి దూరంగా ఉండాలని హైందవ సోదరులకు ప్రదీప్ పిలుపునిచ్చారు. ఆ రోజున దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొననున్నదని, కావున తెలంగాణలో సెలవు ప్రకటించాల్సిందిగా, తద్వారా ప్రజలందరూ శ్రీబాలరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించే అవకాశాన్ని కలిగించగలరని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఆ రోజు అన్ని దేవాలయాల్లో పూజలు, ప్రసాద, అన్నదాన వితరణ సాయంత్రం దీపారాధన చేయనున్నట్లు తెలిపారు.

## చింతపల్లి రాజరాజేశ్వారి ఆలయంలో శ్రీరాములోరి ప్రాణ ప్రతిష్ట వేడుకలు

చింతపల్లి ప్రభాతవార్త:

500 సంవత్సరాలుగా కోట్లాది మంది హిందువులు అయోధ్యలో రామమందిరం నిర్మాణం చేపట్టి రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేయాలని ఎదురు చూశారని, దశాబ్దాల ఎదురుచూపు తరువాత హిందువుల కల సాకారమవుతున్న నేపథ్యంలో ఈనెల 22న ఆ శుభ గడియలు వచ్చిన నేపథ్యంలో అయోధ్య శ్రీ రాములోరి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయ ప్రాంగణంలో శ్రీ సీత రామచంద్ర విగ్రహాలకు ప్రత్యేక అభిషేకలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ పురవీధుల గుండా ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు, కోలాట బృందాలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు రాజరాజేశ్వర ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో లైవ్



ప్రొజెక్టర్ ద్వారా భక్తులు అందరూ విక్షంచే విధంగా ఏర్పాట్లు చేసినట్టు, తదనంతరం భక్తులందరికీ అన్నదానా వితరణ కార్యక్రమం దాతల సహాయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా గ్రామంలో గడపగడపకు 5 దీపాలను వెలిగించి రాములోరికి మంగళహారతులు అర్పించి దీపారాధన చేయాలని కోరారు.

## నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు సీజ్

హాలియా, ప్రభాతవార్త. జనవరి 20:



మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి అదేశాల మేరకు శనివారం హాలియా సీఐ గాంధీనాయక్ అధ్వర్యంలో హాలియా సర్కిల్ పరిధిలో నెంబర్ ప్లేట్లు లేని 15 మోటార్ సైకిళ్లను స్పెషల్ డ్రైవ్ నిర్వహింఇ సీజ్ చేశారు. ఈసంద ర్భంగా సీఐ గాంధీనాయక్ మాట్లాడుతూ వాహనాలు తప్పనిసరిగా తమ వాహనాలకు నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని అలా వేయించుకోకపోతే అట్టి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. సీజ్ చేసిన వాహనాలను హాలియా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్పెషల్ డ్రైవ్‌లో హాలియా ఎస్.ఐ. శోభన్‌బాబు, నిడమనూరు ఎస్.ఐ. గోపాల్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మార్వో శంషుద్దీన్

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలంలో ఓటరు నమోదు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్వో శంషుద్దీన్ శనివారం తెలిపారు. మండలంలోని చింతపల్లి, కుర్మేడు, ధైర్యపురితాండ పలు గ్రామాలలో పోలింగ్ బూత్‌లను సందర్శించి, 18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదు కాని వారు, ఓటరు జాబితాలో చిరునామా, ఇతర సవరణల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారి వెంట ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ డిడబ్ల్యూఓ కృష్ణవేణి, సిడిపిఓ లావణ్య, ఆర్ఐ యాదయ్య, సూపర్ వేజర్ శ్రీనివాస్ రెడ్డి, బీఎల్ఓలు అంజలి, పద్మావతి, మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ఎస్ఆర్ఎంసిఎఫ్ క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



హయత్ నగర్‌లోని ఎస్ఆర్ఎంసిఎఫ్ అకాడమీకు చెందిన క్రీడాకారులు ఇటీవల బెంగుళూరులో సంక్రాంతి సంబరాలు సందర్భంగా నిర్వహించిన అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్‌కి చెందిన ఎస్ఆర్ఎంసీఎఫ్ క్రికెట్ అకాడమీ జట్టు మొదటి విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొని విజేతగా నిలిచిన ఎస్ఆర్ఎంసిఎఫ్ క్రీడాకారులకు స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వారికి బహుమతులు అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎంసిఎఫ్ హెడ్ కోచ్ పీవీ శ్రీనివాస్ రావు, డైరెక్టర్ రిషిత శ్రీ, కోచ్ పెరుమాండ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో పుస్తకాల పంపిణి

రామన్నపేట, జనవరి20 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే విద్యాసంవత్సరంలో ఐదవ తరగతిలో గురుకుల పాఠశాలలో చేరడానికి అవసరమైన ప్రవేశపరీక్షకు సంబంధించిన పుస్తకాలను శనివారం ఆసర స్వచ్ఛంద సేవాసంస్థ అద్యక్షుడు మేడి హరికృష్ణ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 11న జరుగబోయే గురుకుల ప్రవేశపరీక్షకు విద్యార్థులు కష్టపడి చదవాలని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు గురుకుల విద్య ఒకవరమని, ప్రతీ ఒక్కరూ స్టడీ మెటీరియల్స్ ఉపయోగించి గురుకులాల్లో సీట్లు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దిరెడ్డి శంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జి.అండమ్మ, పి.భార్గవి, సంస్థ సభ్యులు గిరిబాబు, ఏల్లాచారి, శివసాయి, లింగస్వామి, సైదులు పాల్గొన్నారు.

## తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్‌కు డాక్టరేట్ పట్టా అందజేత

తుంగతుర్తి జనవరి 20, ప్రభాతవార్త:



ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసిన యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ భవిష్యత్తు తరాల కోసం ఆరాటపడే మనస్తత్వం ఉన్న తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ చేసిన అనేక ప్రజా సేవా కార్య క్రమాలను గుర్తించి శనివారం బేగంపేట మారిగోల్డ్ హోటల్‌లో న్యూమాంక్స్ కుంగ్‌ఫు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిల్ జనరల్ ఆఫ్ టర్కియల్మాన్ ఒర్హాన్ ఒఖాన్ చేతుల మీదుగా యునైటెడ్ థియోలాజికల్ రీసెర్స్ యునివర్సిటీ వారు తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. దీంతో తుంగతుర్తి నియోజకవర్గ ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షులు అంబటి రాములు, అంబటి ప్రసన్న, జైపాల్‌నాయక్, వివిధ పార్టీ రాజకీయ నాయకులు, మేధావులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన ఎన్ఎస్‌బిఆర్ ఫౌండేషన్

వేములపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:



మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన బొల్లెపల్లి చిన్నమల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎన్ఎస్‌బిఆర్ ఫౌండేషన్, వ్యవస్థాపకులు, గ్రామపంచాయతీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి రూ.6వేల నగదు ఆర్థిక సహాయం అందజేసి మృతుని అంత్యక్రియలకు హాజరైన 150మంది మిత్రులకు అవసరమైన భోజన వసతి కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పందుల జానకిరాములు, పందుల సైదులు, భారీ లింగయ్య, కానుగు రాములు, జేరిపోతుల గిరిబాబు, కొలిపాక మల్లయ్య, పందుల భీమయ్య, పందుల పెద్దసైదులు, బొడ్డు వెంకన్న, ఉయ్యాల వెంకన్న, బొల్లెపల్లి చిన్నసైదులు, బొమ మ్మగాని లింగయ్య, బొమ్మగాని ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అసత్య ప్రచారాలను మానుకోవాలి : సుర్కంటి సత్తిరెడ్డి

*బీబీనగర్, జనవరి 20 ప్రభాతవార్త*

గత కొద్ది రోజులుగా బిఆర్ఎస్ నాయకులు రైతు బంధు పథకంపై చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకుని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి సహకరించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి హితవు పలికారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకర్లతో మాటా ్లడుతూ ఇంత వరకు రైతుల ఖాతాల్లో బడ్బులు జమ కాలేదని అసత్య ప్రచారం చేయడం తగదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు బంధు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హాయాంలో మార్చి-ఏప్రిల్ వరకు కూడా రైతు బంధు జమ చేసినా రోజులు కూడా ఉన్నాయన్నారు. ఓటమిని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ దేవేందర్

*చౌటుప్పల్, జనవరి 20 ప్రభాతవార్త*



సమాజంలో జరగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ కోరారు. కొయ్యలగూడెంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిచయం లేని వ్యక్తులకు ఓటిపి, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రాంలల్లో పరిచయాలు చేసుకోవద్దన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి బోజనం చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

...తహసీల్దార్ శ్రీనివాస్‌రావు

*నూతనకల్,20జనవరి,ప్రభాతవార్త:*



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రావు అన్నారు. ఓటరు నమోదు ప్రత్యేక ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని మిర్యాల, పెదనెమిల గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించి ప్రతి బిఎల్వో ఓటు నమోదుపై యువతి యువకులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ కేంద్రాల అధికారులు ,బిఎల్వోలు, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

*నల్లగొండ అర్బన్, జనవరి 20, ప్రభాతవార్త:*

జవహర్ నవోదయ విశ్వవిద్యాలయం చలకుర్తి క్యాంప్ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఉమ్మడి నల్లగొండ జిల్లాలో శనివారం ఉదయం 11.30 ని.ల నుండి మధ్యాహ్నం 1.30 ని.ల వరకు ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 పరీక్ష కేంద్రాలలో జిల్లా విద్యాశాఖధికారి బొల్లారం బిక్షపతి ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లాలో 12పరీక్ష కేంద్రాలలో మొత్తం 2254 మంది పరీక్షకు దరఖాస్తు చేసుకోగా 1657 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 597 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష నిర్వాహణకు 12 మంది చీఫ్ సూపరింటెండెంట్స్, జీసిపివికి సంబంధించిన సెంటర్ లెవెల్ అబ్జర్వేర్స్, 12 రూట్ ఆఫీసర్స్‌లను నియమించారు.

## బెల్టుషాపుల బంద్‌కై తీర్మానం

*మర్రిగూడ, జనవరి 20 ప్రభాతవార్త*

మండలంలో బెల్టుషాపుల బంద్‌కై కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యేగా గెలిపిస్తే గ్రామాల్లో బెల్టు షాపులను బంద్ చేయిస్తానని హామీ ఇచ్చారని, హామీ ప్రకారం మండలంలో బెల్టుషాపులను రద్దు చేయించారన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు తమ తమ గ్రామాల్లో బెల్టుషాపుల బంద్‌కు నోటీసులు ఇచ్చి బెల్టుషాపులను రద్దు చేయిస్తామని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి సర్పంచ్ కొట్టం మాధవి రమేష్, అజలాపురం సర్పంచ్ దండేటికార్ అనసూయ అంజయ్య, రాజుపేట తండా సర్పంచ్ సక్కుభాయి బిచ్చునాయక్, భీమనపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, కమ్మగూడ సర్పంచ్ మార్నేని నిర్మల లూర్థయ్య, తిరుగండ్లపల్లి సర్పంచ్ అయితపాక జంగయ్య, లెంకలపల్లి



సర్పంచ్ పాక నగేష్, సరంపేట సర్పంచ్ వెనుమల వెంకటమ్మ మధుకర్, కొట్టాల సర్పంచ్ గంట కవిత యాదయ్య, ఇందుర్తి సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్న రవి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి, కొడాల వెంకటరెడ్డి, జమ్ముల వెంకటేష్, మాతంగి నవీన్, కొలుకులపల్లి జంగయ్య, జాల వెంకటయ్య, సీత యాదయ్య, తన్నీరు యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొప్పోల్‌లో ఇంటింటికి అక్షింతల వితరణ కార్యక్రమం

ప్రారంభించిన సర్పంచ్, ఎంపిటిసి

ఊరంతా పండుగ వాతావరణం

భక్తిభావంతో మెలగాలని ప్రజలకు పిలుపు

**గుర్రంపోడ్, జనవరి 20, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా గుర్రపోండ్ మండలం కొప్పోల్ గ్రామంలో శనివారం ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతల వితరణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తిరుగుడు జ్యోతి లింగారెడ్డి, ఎంపిటిసి ఆవుల వెంకన్న యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామంలోకి భక్తిభావం పెంపొందే విధంగా కార్యక్రమాన్ని చేపట్టా మని, అయోధ్య రామయ్య అక్షితల్ని ప్రతి ఇంటికి అందజేస్తమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రామకృష్ణ శర్మ, శివాజీ శర్మ, బల్గురి నగేష్, భైరవోని నగేష్, కొత్త నాగరాజు, భైరి బలరాం, పరమేష్ గౌడ్, పందుల రవి, తెలుకుంట్ల రవి, అమరోజు వెంకటయ్య, ఐతగోని వెంక



టేశం, పొల వెంకన్న, కొట్ర నరేందర్,ప్రభాకర్, కృష్ణగౌడ్, మామిడి వినోద్, నీలం సైదులు, ఈర్ల రాంబాబు, కట్టెకోలు రామకృష్ణ, పాలోజు సతీష్, నరేష్, జోగు మల్లికార్జున్, వల్కి గణేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి వైద్య సేవల పరిరక్షణ కోసమే జన ఆరోగ్య సమితి



...సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి

*నూతనకల్,20జనవరి,ప్రభాతవార్త:*

క్షేత్రస్థాయి వైద్య సేవల పరిరక్షణ కోసమే జన ఆరోగ్య సమితి ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నెలలో నిర్వహించే జన ఆరోగ్య సమితి సమావేశంలో ప్రజలకందే వైద్య సేవలపై ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియజేయాలని స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహించిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజలకోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఉప కేంద్రాలలో నిర్వహించే అన్ని రకాల సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని , ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా ఆరోగ్య జన సమితికి తెలియపరచాలని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ నాగేష్, నూతనకల్,ఎడవెల్లి గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలు , గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి గురై ఇల్లు దగ్ధం

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 20 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని రాపర్తి పెంటయ్యకు చెందిన ఇంట్లో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న ఫ్రిజ్, బీరువాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇంట్లో ఉన్న సుమారు రూ.20 వేల నగదు, నిత్యవసర సరుకులు దగ్ధమయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి వాటర్ చల్లి మంటలను ఆర్పివేసినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గ్రామ పంచాతీ అభివృద్ధి ప్రణాళికా నిధులపై సమీక్ష సమావేశం

*పెనపహాడ్,20జనవరి,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2024-25 సంవత్సరానికి సంబందించి గ్రామ పంచాతీ అభివృద్ధి నిధుల పై సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా సిఈవో జి.సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్స రానికి సంబందించి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిలు తయారు చేయాలని మండల,గ్రామ స్థాయి అధికారులకు సూచించారు. మండలం లోని అన్ని శాఖల అధికారులకు ,గ్రామ పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రణాళికలు రూపొందించి,వాటిని ఉన్నతాధికారులకు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో బాణాల శ్రీనివాస్, తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఎంపివో నరేష్, ఆయా శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# ఆలేరు ఎన్‌సీసీ విద్యార్థులకు మంచి పేరు ఉంది

**-ఎన్‌సీసీ కమాండిగ్ ఆఫీసర్ కల్నల్ అజయానంద కండూరి**

**ఆలేరు, ప్రభాతవార్త :**

ఆలేరులో గల జిల్లా ఉన్నత పాఠశాలను శనివారం వరంగల్ 10వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ అజయానంద్ ఖండూరి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ విద్యార్థులతో అనేక విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆలేరు పాఠశాలలో ఎన్‌సీసీ చాలా పేరుపొందిందని, దీనికి ఎన్‌సీసీ అధికారితో పాటు ఈ పాఠశాల ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని అన్నారు. రాబోయే కాలంలో కూడా ఈ సహకార భావనతో విద్యార్థులను




ఎన్‌సీసీలో చేరేలా ప్రోత్సహించాలని, తద్వారా పరోక్షంగా దేశ రక్షణలో పాలుపంచుకోవాలని అన్నారు. దేశవ్యాప్తంగా ఎన్‌సీసీలో చేరేందుకు విద్యార్థులు ఎంతో ఉత్సాహం చూపుతున్నారని, వారికి ఎన్‌సీసీ ద్వారా పై చదువులతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో కూడా అద్భుతమైన భవిష్యత్తు ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎన్‌సీసీ విభాగాన్ని, పాఠశాల మైదానాన్ని, డిజిటల్ తరగతి గదులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్‌సీసీలో ఎనలేని సేవ చేస్తున్న అధికారి దూడల వెంకటేష్‌ను అభినందించారు. ప్రతి సారి ఈ పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు ఐఐటీలో సీట్లు పొందడం సంతోషమని, అలాగే ఈ సారి కూడా జరగబోయే పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు పొంది ఐఐటీలో సీట్లు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యాంసుందరి, ఉపాధ్యాయులు కోటగిరి శేఖర్, మంద సోమరాజు, యోగేశ్వరరావు, హరినాథ్‌రెడ్డి, సాంబశివ, ఖాజా అలీ, నవీన్, రవి, వేణు, విజయలక్ష్మి, కవిత, స్వర్ణలత, లక్ష్మమ్మ, మీరా, తదితరులు పాల్గొన్నారు.

## కల్లు వృత్తిదారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**-రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ**



**మోటకొండూరు ప్రభాతవార్త, జనవరి 20:**

మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారుల క్యాలెండర్‌ను గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొలగాని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గీత వృత్తిపై ఆధారపడిన లక్షలాది పేద, వెనకబడిన వృత్తిదారుల సంక్షేమం కొరకు అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కల్లుగీత కార్మిక సంఘాలకు గ్రామ పట్టణాలకు పునాదిగా వన పెంపకం 10 ఎకరాల భూమి కల్లు దుకాణాల ఏర్పాటులకు 200 గజాల స్థలం అందుకు ఆర్థిక సహకారం అందించాలని, చెట్టుపై పడి మరణించిన వారికి కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, తాత్కాలికంగా గాయపడిన వారికి 2 లక్షల నష్టపరిహారం పెంచాలని కోరారు. గతంలో సివిల్ అసిస్టెంట్ ధ్రువీకరణ, మెడికల్ బోర్డు పద్ధతిని రద్దు చేయాలని, వివిధ వృత్తిదారులకు లైసెన్స్‌లు సహకార సంఘాలు టీఎఫ్టీ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వృత్తిదారులకు పెన్షన్ పెంచాలని, వృత్తిదారులకు మోపెడు వాహనాలు వృత్తి ఆధునీకరణ చర్యలు తీసుకోవాలని, కార్పొరేషన్‌కు 100 కోట్లు కేటాయించాలని, కొత్త గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాజుల వెంకటేష్, తండ రాములు, గడ్డం అంజయ్య, గాదెగాని మాణిక్యం, తాళ్లపల్లి వెంకటయ్య, బొలగాని జహంగీర్, లోడె యాదగిరి, బొల్లెపల్లి సత్తయ్య, సీస మల్లేశం, పోతుల సత్యనారాయణ, వంగాల మల్లేష్, గడ్డం జాంగిర్, గడ్డం శ్రీనివాస్, వంగాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వార్త 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన తహసిల్దార్ శాంతి లాల్**



**మోటకొండూరు, ప్రభాతవార్త:**

వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం తహసిల్దార్ శాంతి లాల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ .. వార్త పత్రిక ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలో పనిచేస్తుందని, నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ అనేక మంది పేద, బడుగు వర్గాల సమస్యలను పరిష్కరిస్తూ వారి మన్ననలను పొందుతుందని కొనియాడారు. వార్త పత్రిక మరిన్ని శిఖరాలు అధిరోహించి దినదినాభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనంతుల నరసింహారెడ్డి, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అనంతుల పాండురంగారెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్



**తుర్కపల్లి, ప్రభాతవార్త ::**

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల పీటీఎం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో టీచ్ ఫర్ చేంజ్ నిర్వాహకులు బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించినటువంటి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను తల్లిదండ్రుల చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయురాలు కళ్యాణి, శ్రీలత, రజిత, భానులత, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీనివాస్, ఆంజనేయులు, నరసింహులు, స్వామిదాస్, లక్ష్మి, జ్యోతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికకు అనుమతించింది. కావున పాఠశాల యాజమాన్య కమిటీలో పాల్గొనాలని అనుకుంటే 6వ తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ నెల 23వ తేదీ లోపు పాఠశాలలను సంప్రదించాలని తుర్కపల్లి మండల రాంపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మధుప్రకాష్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ .. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు 29వ తేదీ ఉదయం 7 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యాదగిరీషుడి సేవలో సీఎంవో చంద్రశేఖర్‌రెడ్డి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం తెలంగాణ రాష్ట్ర సీఎంవో చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చస్వాములు మర్యాదపూర్వకంగా ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని వితరణ చేశారు.

## మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనిల్ నియామకం

**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**



మాల మహానాడు యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన చిపురి అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు మెట్టు హరి శనివారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ .. జిల్లాలో మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల లతీఫ్, రేకల ఆంధ్రయ, కరుణాకర్, బందల కిష్టయ్య, అల్లే సుధాకర్, అంజయ్య, ఎడ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీడీవో చంద్రమౌళి సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతితో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం మండల స్థాయి గణిత ప్రతాభా పాఠవ పోటీలు నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి 50 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆంగ్ల మాధ్యమంలో కంచనపల్లి కేజీబీవీ విద్యార్థి మౌనిక, అడ్డగూడూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రవీణ్, కీర్తన, తెలుగు మాధ్యమంలో చౌళ్ల రామారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కావ్య, మనీషా ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ గణిత ఫోరం జిల్లా అధ్యక్షుడు భూపతి వెంకన్న, ప్రధానోపాధ్యాయురాలు రహిమున్నీసా, గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవి, రాంగోపాల్, దామోదర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్ష ఎంతో దోహదం



**గుండాల, ప్రభాతవార్త :**

విద్యార్థులలోని గణిత ప్రతిభ నైపుణ్యాలను వెలికి తీయడానికి గణిత ప్రతిభా పరీక్ష ఎంతో దోహదపడుతుందని మండల విద్యాధికారి వీ.పూరిశ్రీధర్ అన్నారు. తెలంగాణ గణిత ఫోరం వారు మండల స్థాయిలో నిర్వహించే గణిత టాలెంట్ టెస్టుకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఐతరాజు గిరివర్ధన్, యాదాద్రి జిల్లా తెలంగాణ గణిత ఫోరం అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీరంగం నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి యాస రాజశేఖర్‌రెడ్డి, సుద్దాల గణిత ఉపాధ్యాయులు దుబ్బాక జనార్ధన్‌రెడ్డి, శౌరి, సీఆర్‌పీ దేవనబోయిన లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఆర్థిక సహాయం

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 3వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో సయ్యద్‌ఫారుక్ సతీమణి సయ్యద్‌ఫరీఫబీ మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి పరామర్శించి వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్‌యాదవ్, గౌటి సదానందం, మోత్కుపల్లి భిక్షపతి, మోత్కుపల్లి భాస్కర్, బూడిద వెంకటేష్, బూడిద స్వామి, బూడిద రాజు, షేక్ నజీర్, సయ్యద్, యూనిస్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ సారధ్యంలో ప్రియా సిమెంట్ ప్రజాభిప్రాయ సేకరణ సభ

## - ఉత్పత్తి పెంచేందుకు ప్రజలంతా మద్దతు

మేళ్లచెరువు జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామపంచాయితీ పరిధిలోగల రెయిన్ ఇండస్ట్రీయస్ లిమిటెడ్ ప్రియాసిమెంట్ పరిశ్రమ సమీపానగల ఆవరణలో శనివారం మాడుస్థాయి లలో ప్రజాభిప్రాయసేకరణ సభలు జరిగాయి. పరిశ్రమలో సిమెంట్ ఉత్పత్తిని పెంచేందుకు సభలో పాల్గొన్న ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరు పూర్తిస్థాయిలో మద్దతు పలికారు. స్థానిక నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని, గ్రామాల అభివృద్ధికి, దేవాలయాల, పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని, ఇంటర్ నుం చి డిగ్రీవరకు ఉండేవిధంగా కాలేజీ ఏర్పాటు చేయాలని, కాలుష్యాన్ని పూర్తిస్థాయిలో నివారించాలని, పరిశ్రమ సమీపంలో ఉన్న గిరిజన తండాల అభివృద్ధికి, గిరిజ నుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రామాపురం గ్రామంలో కళ్యాణమండవం నిర్మించాలని సభలో మాట్లాడిన 74మంది




ముక్తకంఠంతో కోరారు.

స్థానిక ప్రజలకు మేలు చేయాలి.. జిల్లా కలెక్టర్ వెంకటరావు....పరిశ్రమ సమీపంలోని గ్రామాల ప్రజలకు, తండాల గిరిజనులకు మేలు చేయాలని సభలో మాట్లాడి న వారందరి న్యాయమైన కోర్కెలను అమలు చేయాలని, గ్రామాల అభివృద్ధికి శ్రద్ధ చూపాలని, కాలుష్యాన్ని నివారించాలని, ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కలెక్టర్ కోరారు.

**ఉచిత వైద్యం, విద్య అందిస్తాం...**

సభలో పరిశ్రమ అధికారులు గుర్రవ్వ, శ్రీనివాసరెడ్డి, ప్రసాదరావు, విజయారెడ్డిలు మాట్లాడుతూ స్థానిక ప్రజలందరికీ ఉచిత వైద్యం, ఉచితవిద్య అందిస్తామని, రామాపురం గ్రామంలో కళ్యాణ మండపం నిర్మిస్తామని, కాలేజీ ఏర్పాటు చేస్తామని, 70శాతం ఉద్యోగాలు స్థానిక నిరుద్యోగులకు ఇస్తామని, పరిశ్రమ సమీపాన గ్రామాల అభివృద్ధికి, తండాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని అన్నారు. ఈ సభలో అడిషనల్ కలెక్టర్ ప్రియాంక, ఆర్డీవో జదీశ్వర్‌రెడ్డి, సురేష్, తహసిల్దార్ జ్యోతి, మండ్రిప్రగడ శశిధర్, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, సర్పంచ్‌లు మైలా మల్లికార్జున్‌రావు, తుమ్మల అన్నపూర్ణమ్మ, దా రావత్ లక్ష్మి, భూక్య రవినాయక్, భూక్య భిక్షం, నూనావత్ శ్రీనివాసరావు, పాలేటి రామారావు, నూరిశెట్టి బసవయ్య, కొట్టె నర్సింహారావుతోపాటు అన్ని శాఖల అధికారులు, సమీప గ్రామాల ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సాగర్ నీటిని విడుదల చేసి పంటను పరిరక్షించాలి

నేరేడుచర్లటౌన్(పాలకీడు) జనవరి 20 ప్రభాతవార్త



నాగార్జునసాగర్ నుండి నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకొని పంటను పరిరక్షించాలని పాలకీడు మండల సిపిఎం కార్యదర్శి కందగట్ల అనంతప్రకాష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన శనివారం పాలకీడులో మాట్లాడుతూ సాగర్ నీరు రాక భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో, బావుల్లో నీళ్లులేక వేసిన పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉందని అన్నారు. ముఖ్యంగా జాన్‌పహాడ్ మేజర్‌కింద రైతులు వేసిన పంటపొలాలు ఎండిపోయే దశలో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదలశాఖ మంత్రిగా ఉన్నందున రైతాంగం సమస్యలు అర్థం చేసుకొని సాగర్ నీటిని విడుదలచేసి పంటలు కాపాడేవిధంగా ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఛైర్మన్ పగడాల మట్టేష్, మాజీ సర్పంచ్ సుంకరి క్రాంతి కుమార్, మాజీ సర్పంచ్, రైతుసంఘం నాయకులు గుర్రం ధనమూర్తి, కొప్పు రామకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రణాళికలు 31వ తేది నాటికి పూర్తి

## - ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్

మేళ్లచెరువు జనవరి 20 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండలస్థాయి సభలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామవ ంచాయితీల 2024-25 అభివృద్ధి ప్రణాళికలు, మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళికలు జనవరి 31వ తేదికిపూర్తి కావాలని అన్నారు. గ్రామాల అభివృద్ధి గురించి, ప్రభుత్వ ప్రజా సంక్షేమపథకాల గురించి చర్చించారు. ఈ సభలో స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, ఎంపివో వీరయ్య, అన్ని గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యదర్శు లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీవనభృతి కల్పించిన జమాతే ఇస్లామి హింద్ సంస్థ

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 20 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన గఫార్ గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతితో కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుండగా విషయం తెలుసుకున్న జమాతే ఇస్లామి హింద్ సంస్థ పట్టణ అధ్యక్షుడు మజీద్ స్పందించారు. ఈ విషయంలో వారి ఆర్థిక పరిస్థితి బాగాలేదని జమాతే ఇస్లామి హింద్ సంస్థ జిల్లా ప్రతినిధులతో మాట్లాడి గఫార్ భార్య రేష్మకు జీవనభృతికి రూ.10వేలు విలువ చేసే తోపుడుబండి, హోటల్ నడుపుకునేందుకు కిరాణ వస్తువు లను శనివారం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆపదలో ఉన్న పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన జమాతే ఇస్లామిహింద్ సంస్థకు, ప్రతినిధి మజీద్ ను స్థానిక ముస్లిం సోదరులు అభినందనలు తెలిపారు.



# శీలం కిరణ్ కుటుంబానికి అండగా ఉంటాం

## - సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యులు నాగారపు పాండు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 20 ప్రభాతవార్త



అనారోగ్యంతో మృతి చెందిన శీలం కిరణ్ కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యులు నాగారపు పాండు అన్నారు. శనివారం క్యాన్సర్ వ్యాధితో చనిపోయిన సిపిఎం యువ నాయకుడు శీలం కిరణ్ మృతదేహానికి పూలమాలలువేసి విప్లవ జోహార్లతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10సంవత్సరాల క్రితం కిరణ్ చిన్నతనంలోనే తండ్రి శీలం కృష్ణ మృతి చెందగా ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తూ సిపిఎం అనుబంధ సభ్యుడిగా ఉంటూ కుటుంబానికి అండగా ఉన్న కిరణ్ అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించడం కుటుంబానికి, పార్టీకి తీరనిలోటని తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ కుటుంబ సభ్యులను పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటిసభ్యులు పల్లె వెంకటరెడ్డి, సిఐటియు జిల్లా కార్యవర్గసభ్యులు శీలం శ్రీను, పట్టణ కమిటి సభ్యులు తురక వీరయ్య, శీలం వెంకన్న, శీలం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో మరొకరికి ప్రాణదానం చేయవచ్చు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 20 ప్రభాతవార్త



రక్తదానంతో రక్తం అవసరమైన రోగికి అందించి ప్రాణదానం చేయవచ్చని డిఎస్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ దగ్గుపాటి బాబూరావు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన వెంకటరామయ్య అనే డయాలిసిస్ పేషెంట్‌కు రక్తం అవసరం కావడంతో ట్రస్ట్‌ను సంప్రదించగా పట్టణానికి చెందిన నాగేంద్రబాబుతో రక్తదానం శనివారం అం దించడం జరిగింది. ఎంతో మంది పేదలు గుండె, డయాలసిస్ వ్యాధులతోపాటు ప్రమాదంలో అవసరమైన రక్తం లభించక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారికి ఉచితంగా ట్రస్ట్ ద్వారా రక్తాన్ని అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఇతరులకు సహాయపడాలన్నారు. ఈ సందర్భంగా 18సార్లు రక్తదానం చేసిన నాగేంద్రబాబుకు దగ్గుపాటి బాబూరావు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా బిజెపి అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డిని సన్మానించిన బిజెపి నేతలు

నేరేడుచర్లటౌన్ జనవరి 20 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షుడిగా బొబ్బా భాగ్యరెడ్డి రెండవసారి ఎన్నికైన సందర్భంగా నేరేడుచర్ల మండల బిజెపి అధ్యక్షుడు పార్థనబోయిన విజయ్‌కుమార్ అధ్యక్షతన శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షుడిగా బొబ్బా భాగ్యరెడ్డి ఎన్నికైన నాటి నుంచి పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యలపై, ప్రభుత్వంపై పోరాడటంలో అనుక్షణం శ్రమిస్తూ పార్టీని బలోపేతం చేశారన్నారు. మఠంపల్లి మండలం గుర్రంబోడు రైతుల కోసం రాష్ట్రస్థాయిలో ప్రభుత్వంపై పోరాటం చేసి జైలుజీవితం అనుభవించి కోర్టులో సైతం గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి మొట్టికాయలు వేయించి రైతుల భూములను తిరిగి వారికి సొంతం చేసిన ఘనత భాగ్యరెడ్డిదన్నారు. ఒక సామాన్య కార్యకర్త స్థాయినుండి అనేక పోరాటాలు చేస్తూ జిల్లా అధ్యక్ష స్థాయివరకు ఎదగడం చాలా ఆనందంగా ఉందన్నారు. మరోసారి సూర్యాపేట భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి, సహకరించినవారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, నాయకులు గుండెబోయిన వీరబాబు, అంబళ్ల నరేష్‌గౌడ్, పత్తిపాటి విజయ్, మండల అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, గండ్రెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, నర్సింగ్ అంజయ్య, ఇంటి రవి, కాటేబోయిన లింగరాజు, కీత శ్రీను, దుండిగల యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద వర్గాలకు మేలు

## -ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్‌నాయక్

మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్‌నాయక్ అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న కాంగ్రెస్‌యువనేత బల్మూరి వెంకట్‌ను హైద్రాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో సరైన నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మద్దతో అర్హులందరికి సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామన్నారు. ఆయన వెంట ఎన్ఎస్‌యుఐ నాయకులు చందల ప్రశాంత్, సంజు, నవీన్, లోకేష్, నరేష్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, అంబేద్కర్‌లున్నారు.

## డెక్కన్ సిమెంట్ ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

నేరేడుచర్లటౌన్(పాలకీడు) జనవరి 20 ప్రభాతవార్త



పాలకీడు మండలం భవానిపురంలోని పాఠశాలలో డెక్కన్ సిమెంట్ ఆధ్వర్యంలో శనివారం మ్యాక్స్ కేర్ హాస్పటల్ మిర్యాలగూడ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని డెక్కన్ సిమెంట్ వైస్ ప్రెసిడెంట్ ఎం.శ్రీనివాసరాజు, జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వరరావులు ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో పిల్లలకు, స్త్రీల గర్భకోశ వ్యాధులకు, ఎముకలు, కంటి సాధారణ వ్యాధులకు మ్యాక్స్ కేర్ హాస్పటల్ వైద్యులు నవీన్‌కుమార్, మౌనిక, వి కాస్, రాజేంద్రప్రసాద్, గౌతమిలు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి పిల్లలు, పెద్దలు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు సూచనలు చేశారు. మండలంలోని శూన్యపహాడ్, చెరువుతండా, కొత్తతండా, కల్మటతండా, రావిపాడ్, మహంకాళిగూడెంకు చెందిన సుమారు 380 మందికి వైద్యపరీక్షలు చేశారు. అవసరమైనవారికి డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ ఉచిత మందులు పంపిణీ చేసి వైద్య పరీక్షలకోసం వచ్చిన వారికి ఆహారం, నీరు, రవాణసౌకర్యం కల్పించారు. ఉచిత పరీక్షలు చేయించుకున్న ప్రజలు డెక్కన్ సిమెంట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో పిఆర్‌వో గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జనవరి 20 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమఅర్చకులు శాస్త్రోక్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నేరేడుచర్లటౌన్ (పాలకవీడు) జనవరి 20 ప్రభాతవార్త



పాలకీడు మండలం గుడుగుంట్లపాలెం గ్రామంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాపగంటి దేవదానం (50) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ లింగయ్య తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం దేవదానం గుడుగుంట్లపాలెంలోని రైతువేదిక నుండి ఇంటికి నడిచివెళుతుండగా జాన్‌పహడ్ నుండి నేరేడుచర్లకు వస్తున్న టిఎస్28 టి0459 నెంబర్‌గల ఖాళీ యాష్ ట్యాంకర్ డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంతో నడిపి ఢీ కొట్టడంతో దేవదానం తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి ఇరువురు కుమార్తెలు ఉన్నారు. మృతుడి భార్య పరిమళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని హుజూర్‌నగర్ ఏరియాఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

# విజృంభిస్తున్న వైరల్ జ్వరాలు

**- దోమల కాటుకు డెంగ్యు, మలేరియాతోపాటు విషజ్వరాలు**

**- దగ్గు, జలుబు, ఒళ్లునొప్పులతో ప్రజలు ఆస్పత్రులపాలు**

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 20 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో వైరల్ జ్వరాలతో ప్రజలు మంచాలపాలు, ఆస్పత్రులపాలు అవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గత కొన్ని నెలలుగా గ్రామీణ ప్రాంత ప్రజలు, పట్టణ ప్రజలు వైరల్ జ్వరాలతోపాటు డెంగ్యు, మలేరియా జ్వరాలే కాకుండా ఎడతెరిపి లేని దగ్గు, జలుబు, ఒళ్లు నొప్పులతో అనేక ఆస్పత్రుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న సంఘటనలు నిత్యం ఎన్నో జరుగుతున్నాయి. హుజూర్‌నగర్ పట్టణంలోని ఆస్పత్రుల తోపాటు కోదాడ, ఖమ్మం తదితర ప్రాంతాలలో ఎంతోమంది ఈ జ్వరాల బాధతో



ఆస్పత్రుల్లో చికిత్సలు పొందుతున్న కేసులు పెరుగుతున్న వైద్యసిబ్బంది అం దుకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో సరైన వైద్యచికిత్స అందించలేని పరిస్థితి కనపడుతుంది, ముఖ్యంగా ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది ఇంటింటికి వెళ్లి రక్త పరీక్షలు చేస్తే ఏ జ్వరం సోకిందో తెలిసే పరిస్థితి ఉంది. అనేక గ్రామాలలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించి దోమలు స్వైరవిహారం చేస్తుండటంతో ఈ జ్వరాలబారిన పడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. హుజూర్‌నగర్ పట్టణంలో అనేక వార్డుల్లో దోమల కాటు వల్ల డెంగ్యు, మలేరియా, ఒళ్లునొప్పులతో కూడిన జ్వరం, అనేక మందికి బోదకాలు వంటి వ్యాధుల బారిన పడిన ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారు. ఇలా జ్వరాలతో బాధపడుతున్న ఎంతో మంది ప్రభుత్వ ఆస్పత్రి తోపాటు అనేక ప్రైవేట్ ఆస్పత్రులు, ఆర్‌ఎంపి వైద్యుల వద్ద నిత్యం వందలాది మంది దర్శనమిస్తున్న సంఘటనలు కోకొల్లలు. పట్టణంలో దోమల బెడద విపరీతంగా ఉన్న స్థానిక మున్సిపాల్టీ సిబ్బంది దోమల నివారణ చర్యలలో భాగంగా దోమల మందు పిచికారి చేయడం, ఫాగింగ్ చేయడం ద్వారా దోమల నివారణ చేసి వ్యాధుల బారిన పడకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## నిరుపేద కుటుంబానికి ఎంపిటిసి 50వేల చేయూత

జప్తివీరప్పగూడెం(మిర్యాలగూడరూరల్),జనవరి 20 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు మృతి చెందిన నిరుపేద కుటుంబానికి ఎంపిటిసి కుటుంబం అండగా నిలిచింది. అడపిల్ల భవిష్యత్ అవసరాల కోసం బ్యాంకులో డిపాజిట్ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్న ఘటన శనివారం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెంలో జరిగింది. అదే గ్రామానికి చెందిన కుంటిగొర్ల రమేష్ పేదవాడు. పది రోజుల కితం ప్రమాదవశాత్తు బావిలో పడి మృత్యువాతపడ్డాడు. దీంతో అతని కుటుంబం ఇంటి పెద్దను కోల్పోయి దిక్కుతోచనిస్థితిలో ఉంది. విషయం తెలుసుకున్న గ్రామ ఎంపిటిసి వంకాయలపాటి రత్నకుమారి, కాంగ్రెస్ నాయకులు చలపతిరావు దంపతులు చలించిపోయారు. అ కుటుంబానికి అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. మృతుని కుమార్తె పేరు మీద 50వేలు బ్యాంక్‌లో డిపాజిట్ చేసి చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. చలపతిరావు దంపతుల దాతృత్వానికి పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జిందా, మాజీ సర్పంచ్ వెంకటయ్య, పేలపోలు శ్రీనివాస్, మానం శ్రీనివాస్‌రావు, చినపిచ్చయ్య, ఎలమందయ్య, శ్రీనివాస్‌రావు, తులరామ్‌సింగ్, నాగుల్‌మీరా, గుడిపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాల ర్యాలీలను విజయవంతం చేయాలి : రాష్ట్ర కార్యదర్శి మట్టయ్య

మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త

ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును ప్రజలు వ్యతిరేకించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో ధీరావత్ మోహన్‌నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో మట్టయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26న జిల్లా కేంద్రంలో ట్రాక్టర్, వాహనాల ర్యాలీలను విజయవంతం చేయాలన్నారు. ఫిబ్రవరి 16న గ్రామీణ సమ్మెను విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్‌మోర్చా ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలన్నారు. 25న హైద్రాబాద్‌లో ఓంకార్‌భవన్‌లో జరిగే బహుజన లెఫ్ట్‌ఫ్రంట్ 6వ అవిర్భావ సభను జయప్రదం చేయాలని దళిత బహుజనులకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, నాయకులు గోపి, కాశీ, కిరణ్, వీరన్న, అశీర్వాదం, జ్యోతి, సందీప్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం హర్షనీయం

మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని మండల విద్యాధికారి బాలాజీనాయక్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం ప్రాథమిక పాఠశాలలో మాజీ ఎంపిపి పేలపోలు తిరుపతమ్మ అర్థిక సహకారంతో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాస్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఎంఇఓ మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని వర్గాలను అదరించే ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులు, అవసరాలను తీర్చేందుకు ప్రజాప్రతినిధులు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు.అన్ని వర్గాలను అదరించే పాఠశాలలను బలోపేతం చేసేందుకు దాతలు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, అల్లం అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి, ఉపాధ్యాయులు అర్.చిన్నవెంకన్ననాయక్, శ్రావణ్, కవిత, పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ రాంబాబు, యాదయ్య, పెంటమ్మ, రాణి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులను ధైర్యంగా ఎదుర్కోవాలి: మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

మిర్యాలగూడ, జనవరి 20 ప్రభాతవార్త



మానసిక శారీరక వేధింపులను విద్యార్థులు బాలికలు ధైర్యంగా ఎదుర్కోవాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. శనివారం అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని మిర్యాలగూడ మండలం అన్నారం హైస్కూల్‌లో జరిగిన స్వరక్షడే వేడుకలకు అమె హాజరై మాట్లాడుతూ మగవారితో సమానంగా అడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడకుండా తమను తాము కాపాడుకునేటట్లు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన అన్ని వసతులను వినియోగించుకోవాలన్నారు. బాలికలు విద్యలో రాణిస్తూ మానసికంగా శారీరకంగా దృడంగా మారి అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నతస్థాయికి చేరుకోవాలని అకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు గోపి, వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు సుశీల, నజీమా తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ స్థలం ఆక్రమణపై విచారణ

**ఆక్రమణపై స్పందించిన జిల్లా కలెక్టర్**

**మల్లూరులో విచారణలో పాల్గొన్న**

**సొసైటీ సభ్యులు**

**మంగపేట జనవరి20, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో దిరైతు సేవా సహాకార సంఘానికి చెందిన స్థలాన్ని మల్లూరుకు చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారని ఈవిషయాన్ని సంఘం వారు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయడంతో శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు గిర్ధావరి నేత కుమారస్వామి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రైతుసేవా సహాకార సంఘం చైర్మెన్ తోట రమేష్, సీఇఒ జగన్నాధం, డైరెక్టర్‌లు, మండల ప్రజలు అక్కడకు చేరుకుని పరిస్థితిని వివరించారు.

మల్లూరులో గల శ్రీలక్ష్మీనర్సింహా స్వామి ప్రధమిక సహాకార పరపతి సంఘం వారు 1983సంవత్సరంలో ఆక సత్యం, చిన్నయ్య గారి నుండి సర్వే నెంబర్9లో 13గుంటల భూమిని మల్లూరు గ్రామంలో కొనుగోలు చేసి 1983లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయి ంచుకుని ఆస్థలంలో సంఘంకు సంబందించిన భవన నిర్మాణం చేయడం జరిగింది. అప్పటి నుండి గ్రామ పంచాయితీ రికార్డుల్లో నమోదు చేశారు. ఇప్పటి వరకు సంఘం పేరు మీదనే ఉంది, శ్రీలక్ష్మీనర్సింహా స్వామి ప్రాధమిక సహాకార పరపతి సంఘం మల్లూరు విలీన ప్రక్రియలో బాగంగా మంగపేటకు మార్చడం జరిగింది, 2020 సంవత్సరంలో కూడా సంఘానికి సంబంధించిన భవనం ఉంది. ఈభవనం శిధిలావస్థకు చేరడంతో దానిని కూల్చి వేశారు. ఈస్థలంలో భవన శిధిలాలు ఉన్నాయని జనవరి17 ఆక రామక్రిష్ణ, ఆక నరేందర్‌బాబు ఈస్థలాన్ని ఆక్రమించుకున్నారు, ఆస్థలంలో పోల్స్



పాతడంతో ఈవిషయాన్ని తెలుసుకున్న సంఘం చైర్మెన్‌తోట రమేష్, వైస్ చైర్మెన్ స్థలం వద్దకు వెళ్ళి ఆపనులను అడ్డుకున్నారు. ఆదే రోజు ఎస్ఐ, తహశీల్దార్‌కు పిర్యాదు చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టను కలిసి ఈవిషయంపై పిర్యాదు చేయడం జరిగిందని రమేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గిర్ధావరి కుమారస్వామి ఆస్థలాన్ని పరిశీలించి గ్రామస్తులను విచారణ జరిపారు. వారి వాంగ్మూల ం తీసుకున్నారు. ఈకార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు మాజీ అధ్యక్షులు, మల్లూరు, గాంధీనగర్, నర్సింహాసాగర్, కొత్తమల్లూరు, చుంచుపల్లి గ్రామాలకు చెందిన వారు సిబ్బంది హాజరయ్యారు.

# మరమ్మతుకు నోచుకోని మారేడు గొండ చెరువు

**తీవ్ర నష్టాలను చవిచూసిన ఆయకట్టు రైతులు**

**6 నెలలు కావస్తున్న నిధులు మంజూరు కాలేదు**

**వచ్చే ఖరీఫ్ వరకైనా చెరువు మరమ్మతులు జరిగేనా ?**

**రూ.4 కోట్లతో ప్రతిపాదనలు పంపిన ఐబి అధికారులు**

**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట శివారులో గల మారేడు గొండ చెరువు మరమ్మతులకు నోచుకోలేదు. గత సంవత్సరం జూలై చివరి వారంలో కురిసిన అతి భారీ వర్షాలకు చెరువు కట్ట మూడు చోట్ల భారీ గండ్లు పడి నీరంత బయటికి పోయింది. చెరువుకు పడిన గండ్ల కారణంగా ఒకే సారి బయటకు వచ్చిన వరద నీరు కారణంగా పొలాలు కొట్టుకుపోయి తీవ్రంగా నష్టపోయారు. కొంత మంది రైతులు వరినాట్లు వేసుకోగా మరికొంత మంది రైతులు నాటుకు దుక్కులను సిద్ధం చేసుకోగా కురిసిన భారీ వర్షాలకు చెరువు తెగి పోయింది. కనీసం చెరువును తాత్కాలిక మరమ్మతులు చేసెందుక అవకాశం లేకుండా పోవడంతో అప్పటి నుండి ఇప్పటి వరకు రైతుల పొలాలు బీడులుగా మారాయి. ఐబి అధికారులు యుద్ధ ప్రాతిపదికన కట్ట మరమ్మతులకు రూ. 4 కోట్లతో ఎస్టిమేషన్ అప్పట్లో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. అయినప్పటికీ నిధులు మంజుకావడంలో తీవ్ర జాప్యం జరుగడం, ఆ తరువాత ఎన్నికల కోడ్ వచ్చి ప్రభుత్వం మారింది. ప్రస్తుతం కాంగ్రేస్ ప్రభుత్వంలోనైనా మారేడు గొండ చెరువు కట్ట మరమ్మతులకు నిధులు మంజూరు వెంటనే మంజూరు చేయాలని ఆయకట్టు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**రెండు పంటలు నష్టపోయిన రైతులు...**

గత ఆరు నెలల క్రితం మారేడు గొండ చెరువు కట్ట తెగిపోవడంతో ఆయకట్టు రైతులు



తీవ్రస్థాయిలో నష్టపోయారు. వరి నాట్లు కొట్టుకుపోవడం, దుక్కలు కొట్టుకుపోవడం, కాలువలకు గండ్లు పడటం జరిగింది. ఆ భూములను చదును చేసుకునేందుకు సైతం రైతులకు తగిన ఆర్ధిక స్తోమత లేదు. గత సంవత్సరం ఖరీఫ్ సీజన్, ఈ సంవత్సరం రబీ సీజన్‌లో వరి నాట్లు వేసుకోక లేదు. దీనితో రెండు పంటలు వరి సాగు చేసుకోలేక రైతులు ఇబ్బంది పడుతున్నారు.

# స్వీపర్ల సర్వీసును ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలి

**పీఆర్సీ ప్రకారం రూ. 27 లు జీతం చెల్లించాలి**

**స్వీపర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి**

**రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి పెన్షన్ రూ.10,500 లు ఇవ్వాలి**

**స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డిరాజు చంద్రయ్య**



**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలల్లో గత కొన్నేళ్లుగా స్వీపర్లుగా పనిచేస్తున్న వారిని ప్రభుత్వం వెంటనే రెగులర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్కూళ్ల స్వీపర్ల సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డిరాజు చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో గత 40 సంవత్సరాల నుండి స్వీపర్లుగా అతి తక్కువ వేతనంపై పనిచేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. తెలంగాణ రాష్ట్రంలో నేటికి అతి తక్కువ వేతనం రూ. 5200 లు పై పనిచేస్తున్నారని, ఎన్నో ప్రభుత్వాలు మారిన స్వీపర్ల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఆంధ్రప్రదేశ్‌లో స్కూల్ స్వీపర్లకు టైమ్ స్కేలు ప్రకారం రూ. 19 వేలు చెల్లిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో పీఆర్సీ సిఫారసుల ప్రకారం రూ. 27 వేలు చెల్లించాలని ఆయన తెలిపారు. అర్హతను బట్టి స్వీపర్లకు ప్రమోషన్స్ ఇచ్చి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఆఫీస్ సబార్డినేట్, అటెండర్ పోస్టుల్లో భర్తీ చేయాలన్నారు. ఏపీఎస్ రెడ్డి హైపవర్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వేతనం చెల్లించి ఆదుకోవాలని ఆయన కోరారు. 10వ పీఆర్సీ ప్రకారం 2014 జూన్ 2 వరకు పనిచేస్తున్న స్వీపర్లను రెగ్యులర్ చేయాలని, లాస్ట్ గ్రేడు పే స్కేలును అమలు చేయాలని చంద్రయ్య డిమాండ్ చేశారు. 61 సంవత్సరం నుండి రిటైర్ అయిన స్వీపర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం కల్పించి ప్రతి నెల పెన్షన్ రూ. 10500 లు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. విధి నిర్వహణలో చనిపోయిన స్వీపర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డిరాజు చంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**పలువురిపై కేసు నమోదు**

**వెంకటాపూర్, జనవరి 20, ప్రభాతవార్త :**



గుడుంబా అమ్మకాలను నియంత్రించేందుకు వెంకటాపూర్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్సై చల్లా రాజు ఆధ్వర్యంలో పోలీసులు మండలంలోని మల్లయ్యపల్లి, చత్రుప్పుల పల్లె, గ్రామాలలోని గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. గుడుంబా తయారీ పాత్రలను ధ్వంసం చేయడంతో పాటు అక్రమంగా గుడుంబా తయారీ చేస్తున్న చత్రుప్పులపల్లికి చెందిన భూక్య జయరాం, మల్లయ్యపల్లికి చెందిన జరుపుల లక్ష్మీలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# చంద్రయ్య మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళి

*చిట్యాల రూరల్ జనవరి 20 ప్రభాతవార్త*



మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గుండెపూరి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం కాంగ్రెకస్ పార్టీ నాయకులు మాజి ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం పార్టీ నాయకులతో కలిసి చంద్రయ్య నివాసానికి వెళ్ళి మతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, నాయకులు నూతి వెంకటేశం, నీలకంఠం నరేష్, ఓర్సు యాదయ్య, సాగర్ల నాగరాజు, ఆవుల శ్రీను, నూతి తిరుమలేశ్, వీరమల్లు, వెంకన్న, మురళి, మహేశ్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

# యువతకు క్రీడా దుస్తులు అందజేత

*చిట్యాల రూరల్ జనవరి 20 ప్రభాతవార్త*



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని వాలిబాల్ క్రీడాకారులకు ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహ్మా సమకూర్చిన క్రీడా దుస్తులను దేశబోయిన నర్సింహ్మా శనివారం క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని క్రీడలతో మానసిక ఒత్తిడి జయించాలని సూచించారు. ప్రభుత్వం క్రీడాకారులనను ప్రోత్సహించి ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాతి కిరణ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం

**లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి**

**సమాజహితానికి పాల్పడటం అభినందనీయం**

**ములుగు అటవీ డివిజన్ అధికారి జోగెందర్**

**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :**

లయన్స్ క్లబ్ సేవలు సమాజహితానికి ఎంతగానో తోడ్పడుతున్నాయని ములుగు జిల్లా అటవీ డివిజన్ అధికారి జోగిందర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ములుగు లయన్స్ క్లబ్, సికింద్రాబాద్ వివేకానందపురం లయన్స్ క్లబ్ లు సంయుక్తంగా శనివారం నిర్వహించిన రక్తదాన శిభిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం చేయడంతో మరొకరికి ప్రాణ దానం చేసిన వారవుతారని తెలిపారు. రక్తదానం చేయడంతో ప్రజలు ఆరోగ్యంగా తయారవుతారని అందుకే ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని ఆయన సూచించారు. ఈ రక్తదాన శిభిరంలో అటవీ శాఖ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేశారు. అటవీ డివిజన్ అధికారి జోగెందర్ స్వయంగా రక్తదానం చేసి పలువురిలో స్ఫూర్తి నింపారు. ఈ రక్త దాన శిభిరంలో 90 మంది అటవీశాఖ అధికారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానందపురం క్లబ్ డైరెక్టర్ పింగిలి నాగరాజు, ములుగు క్లబ్ ప్రసిడెంట్ డా. పూజారి రఘు, చంచు రమేష్, కొండి సాంబశివ, సానికొమ్ము రవీందర్ రెడ్డి, డా. జగదీశ్వర్, ఉదయ్, బలరాం రెడ్డి, సుబ్బారెడ్డి, డా. ప్రవీణ్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, సుజిత్ కుమార్, సతీష్, భరత్, సంబంధిత శాఖల పీజీ విద్యార్థులు, పారా మెడికల్ సిబ్బంది, ములుగు డివిజన్ అటవీ శాఖ అధికారులు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# సమాచారం ఇవ్వని అధికారులపై పోలీస్ కేసులు పెట్టవచ్చు

**నర్సంపేట, జనవరి 20,ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా నర్సంపేట సమాచారం ఇవ్వని అధికారులపై పోలీస్ కేసులు పెట్టవచ్చు అని పాలకుర్తి విజయ్ కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంగం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ శనివారం నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయంలో కోరిన సమాచారం ఇవ్వని అధికారిపై పోలీస్ కేసులు నమోదు చేయవచ్చని వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆర్టిఐ దరఖాస్తు ద్వారా సమాచారం అడిగిన తర్వాత మా దగ్గర ఇంతే సమాచారం ఉంది అంటూ కొంత సమాచారం ఇచ్చి మిగిలింది మా వద్ద లేదని ఇస్తున్నారు. ఉద్యోగులు అలా లేదు అను ముందు అట్టి ఫైళ్లు ఏమయ్యాయి కనబడని ఫైళ్లు పోయిన ఫైళ్లు గురించి పోలీస్ ఫిర్యాదు చేశారా లేదా చెయ్యకపోతే ఎందుకు చేయలేదు అంత నిర్లక్ష్యంగా ఎందుకు వివరించారు. ఉద్యోగ బాధ్యతలలో తమ వంతు కర్తవ్యం నిర్వహిస్తున్నారా లేదా అలా పోలీస్ కంప్లెంట్ ఇవ్వమని అధికారిపై ఆర్టీవో దరఖాస్తుదారుడు కేసులు పెట్టొచ్చునని ప్రభుత్వ ఆదేశాలు



ఉన్నాయి. అయినా ఎందుకు ఇంత నిర్లక్ష్యం ఫైళ్లు పోయిన చర్యలు లేవా అంటే ఎటువంటి చర్యలు తీసుకుంటారు. ఇకపై ఆర్టీఐ దరఖాస్తు ద్వారా సమాచారం అడిగిన సోదరి సోదరులారా అడిగిన సమాచారం కొంత ఇచ్చి మిగిలిన సమాచారం ఇవ్వని పక్షంలో అట్టి సమాచారం వారి వద్ద లేదని భావించి వారిపై పోలీసు ఫిర్యాదు చేయవచ్చు ఈ విషయం స్వయంగా సమాచార కమీషన్ సమాచార హక్కు చట్టంలో పొందుపరచి ఉంది. ఒకవేళ ఆర్టీఐ కార్యకర్తలు గుర్తించి సమాచారం ఇవ్వని అధికారులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేవచ్చు అని పాలకుర్తి విజయ్‌కుమార్ ఆదేవన వ్యక్తం చేశారు.

# సమస్యల పరిష్కారం కోసమే అవగాహన సదస్సు

**-సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ తిరుమల్‌రావు**

**నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకే వినియోగదారుల సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్‌పిడీసీఎల్, సీజీఆర్ఎఫ్ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, చీఫ్ జనరల్ మేనేజర్ తిరుమల్ రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కారం అవగాహన సదస్సు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుమల్‌రావు మాట్లాడుతూ విద్యుత్ మీటర్లలో లోపాలను, విద్యుత్ బిల్లుల్లో లోపాలను, ఓల్టేజి హెచ్చుతగ్గులు, క్యాటరింగ్ మార్పిడి కొత్త సర్వీసులను విడుదల చేయకపోవడం, యజమాని పేరు మార్పిడి అంశాలు అధిక లోడు వివాదం, విద్యుత్ సరఫరా పునరుద్దరణ అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్ వివాదం లాంటి అంశాలపై వినియోగదారులకు క్షున్నంగా ఆయన అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించి పనులు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనట్లయితే జాప్యం చేయకుండా వెంటనే సంబంధిత అధికారికి ఫిర్యాదు చేయాలని ఆయన పేర్కొన్నారు. దీంతో సమస్య పరిష్కారం త్వరితగతిన పూర్తవుతుందన్నారు. మండలంలోని కేవలం ఆరుగురు వినియోగదారుల నుండి ఫిర్యాదులు అందడంతో మండల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలుపడంతో పాటు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో



సంబంధిత చీఫ్ జనరల్ మేనేజర్ చరణ్‌దాస్, ఈఆర్‌సి నరేందర్, ఎస్ఈ మధుసూదన్‌రావు, ఎస్ఎవో సంజీవరావు, ఈఈ సదానందం, నెక్కొండ, నర్సంపేట రూరల్ అర్బన్ ఏడీఈలు స్థానిక ఏఇ రవళి, విద్యుత్ సిబ్బందితో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలి

**- బాల్యవివాహాలను నిర్మూళించాలి**

**దుగ్గొండి, జనవరి 20, ప్రభాతవార్త**

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలని డీఈవో వాసంతి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో పాఠ్యపుస్తకాలను చదువుపించారు. ప్రశ్నలను అడిగి సమాధానాలను రాబట్టారు. అనంతరం రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు. బాల్యవివాహాలను నిర్మూళించాలన్నారు. వయసు నిండని చిన్నపిల్లలకు పెళ్ళిళ్లు చేస్తే అనారోగ్యాల భారిన పడుతారన్నారు. బాలబాలికల పట్ల వివక్షత



చూపవద్దన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలని పాఠశాలకు రాని విద్యార్థులకు ఫోన్ చేసి బడికి వచ్చే విధంగా ఉపాధ్యాయులు చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. పాఠశాల సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువ శాతం హాజరుకావాలన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత పెంపొందించేవిధంగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. తరగతి గదులకు వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలగొండ రామస్వామి, ఉపాధ్యాయులు మహేష్, ఎం.ఎ. అజీజ్, సంధ్యారాణి, జుమ్మిలాల్, వీరభద్రయ్య, జనార్ధన్, రజిని, ఫాతిమా, కరుణ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫేయిర్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన సిద్దార్థ విద్యార్థి

**చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో 9వ తరగతి చదువుతునన మాలోతు తరుణ్‌కుమార్ రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేయిర్‌కు ఎంపికైనట్లు హెచ్ఎం అండెం కర్నాకర్‌రెడ్డి శనివారం తెలిపారు. గత నెలలో జిల్లా స్థాయిలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన సైన్స్ ఫేయిర్‌లో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు



జూనియర్ విభాగంతో ఐదు అంశాలను సీనియర్ విభాగంలో ఐదు అంశాలను ప్రదర్శించడం జరిగిందన్నారు. సీనియర్ విభాగంలో మాలోతు అరుణ్‌కుమార్, గైడ్ టీచర్ దామెర గణేష్ సహాయంతో మేష్ నెట్‌వర్క్ టోపాలజీ అనే ఎక్స్‌బిట్‌ను ప్రదర్శించగా రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థితో పాటు గైడ్ టీచర్‌ను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, మేడి రమేష్‌గౌడ్, వల్లా వేణు, కృష్ణమోహన్, జగదీశ్వర్, బాలరాజు, పైనాల రాజు, వెంకటేశ్వర్లు, నవీన్, వీరాచారి, పొన్నం రమేష్, ఆరె రాజు, నామాల సృజన పద్మ, కవిత, స్రవంతి, దివ్యజ్యోతి, రోజ, సంధ్య, శైలజ, సునితలతో పాటు పలువురు అభినందించారు.

## ఆకులతండా రేషన్ షాపులో ఆ బియ్యం ఎక్కడివి..

**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**



మండలంలోని ఆకులతండా గ్రామపంచాయతీ 24వ రేషన్ షాపులో నిల్వ ఉన్న సుమారు వంద బస్తాల సన్న బియ్యం ఎక్కడివి అని ఇదే గ్రామానికి చెందిన నర్సంపేట పిఎసిఎస్ డైరెక్టర్ డ్యాగల రవీందర్ ఆరోపించారు. ప్రతి నెల రేషన్ షాపులకు సివిల్ సప్లయ్ నుంచి వచ్చే బియ్యాన్ని 15వ తేది లోపే గ్రామస్తులకు సరఫరా చేస్తుంటారు. కాని ఆకులతండా రేషన్ షాపుకు మాత్రం వంద బస్తాలు, సుమారు 50 క్వింటాళ్ల సన్నబియ్యాన్ని సంబంధిత డీలర్ క్వింటాకు రూ.1500లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఇట్టి విషయాన్ని సర్పంచ్‌కు తెలుపగా బియ్యంతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పాడన్నారు. అదేవిధంగా సివిల్ సప్లయ్ అధికారులకు చెప్పినా కూడా పట్టించుకోవడం లేదని రవీందర్ వాపోయాడు. ఇట్టి విషయమై ప్రభాతవార్త సంబంధిత సివిల్ సప్లయ్ అధికారులను తెలుసుకోవడానికి ప్రయత్నించగా వారు ఫోన్లకు స్పందించడం లేదు. ప్రతి నెల ఐదవ తేది లోపు రేషన్ షాపులకు వచ్చే బియ్యాన్ని 15వ తేది లోపే ప్రజలకు సరఫరా చేయాలనే నిబంధన ఉంది. సుమారు 50 క్వింటాళ్ల బియ్యం ఈ షాపులకు ఎలా వచ్చాయని సందేహంగానే ఉంది. ఇట్టి విషయమై సివిల్ సప్లయ్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తండా వాసులు అంటున్నారు.

## విద్యార్థులలో సృజనాత్మక పెంచేందుకే బాలసభలు

**-జెండర్ స్పెషలిస్ట్ హర్షితరెడ్డి**

**నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త**



విద్యార్థులలో సృజనాత్మక పెంచేందుకే బాలసభలు నిర్వహించడం జరుగుతుందని జెండర్ స్పెషలిస్ట్ హర్షితరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో బేటీబచావో, బేటీపడావో స్కీమ్‌లో భాగంగా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో గురిజాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలసభలు, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. బాలికలకు చట్టాల గురించి, హెల్ప్‌లైన్ సెంటర్స్ గురించి వివరించి పిల్లలకు అవగాహన కల్పించారు. బాలికలలో నైపుణ్యాలను పెంచేందుకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి వారిని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్టు హర్షితరెడ్డి, గురిజాల సర్పంచ్ గోడిశాల మమత సదానందం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పారిజాతం, గ్రామ వైద్యులు సహజ, ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగ సంఘాల నాయకులు రాజకీయ పదవుల కోసం పాకులాడొద్దు

**– టిపిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్‌ముదిరాజ్**

**చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త**

కొందరు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు, మరికొందరు ఉద్యోగులే కానీ మరికొందరు నాయకులు రాజకీయ పదవులు అయిన ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవుల కోసం పాకులాడుతూ ఉన్నారని రాజకీయ పార్టీలతో సంబంధం ఉన్నవారు ఉపాధ్యాయ సంఘాలతో సంబంధం ఏమిటని టిపీఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. గౌరవ ప్రధమైన వృత్తిని అపవిత్రం చేయవద్దని ఉపాధ్యాయ సంఘాలలో చిచ్చు పెట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లు ఉద్యోగ, ఉపాధ్యాయ హామీలు అయిన సీపీఎస్ రద్దు, పండిట్, పీఈటీ సమస్యలు, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని లేని పక్షంలో ప్రభుత్వంపై ఉద్యోగ ఉపాధ్యాయులకు నమ్మకం పోతుందని పులి దేవేందర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అటవీ అభివృద్ధి పనులను పరిశీలించిన పిసిసిఎఫ్

**పులిమడుగు క్యాంపింగ్‌సైట్ ప్రారంభోత్సవం**

**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**

గూడూరు అటవీ సబ్‌డివిజన్‌లోని గూడూరు, గంగారం, కొత్తగూడ రేంజిలలో కంపా కార్యక్రమం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను పిసిసిఎస్(సిఎఎంపిఎ) సువర్ణ శనివారం పరిశీలించారు. ఈ మేరకు కంపా నిధులతో చేపట్టిన, చేపడుతున్న ప్లాంటేషన్ పనులను, పలు నిర్మాణ కార్యక్రమాలను ఆమె పరిశీలించి పనుల ప్రగతిపై సమీక్షించారు. ప్రధానంగా కార్లాయి సెక్షన్‌లోని పులిమడుగు వద్ద నూతనంగా నిర్మించిన క్యాంపింగ్‌సైట్‌ను పిసిసిఎస్ ప్రారంభించారు. కొనసాగుతున్న పనులు గురించి స్థానిక అటవీ అధికారులు పిసిసిఎఫ్‌కు వివరించారు. పులిమడుగు ప్రాంతంలో ఏర్పాటు చేసిన బోటింగ్ ప్రక్రియను కూడా పిసిసిఎఫ్ పరిశీలించినట్లు తెలిసింది. ఈ సందర్శనలో భద్రాద్రికొత్తగూడెం సిసిఎఫ్



భీమానాయక్, మానుకోట, గూడూరు ఎఫ్‌డిఓలు కృష్ణమాచారి, చంద్రశేఖర్‌రావు, ఎఫ్‌ఆర్వోలు చలపతి, సురేష్, సువర్చల, డిఆర్‌ఓలు, ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు పాల్గొన్నారు.

# గణిత ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు

**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**

తెలంగాణ గణిత ఫోరం (టిఎంఎఫ్) ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గణితంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈమేరకు గూడూరులోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన టాలెంట్ టెస్టులో పలువురు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లాస్థాయి టాలెంట్‌టెస్టుకు ఎంపికయ్యారు. ఫోరం మండల అధ్యక్షుడు జి శ్రీనివాస్



సంబంధిత వివరాలు వెల్లడించారు. గణిత టాలెంట్ టెస్టులో ఆంగ్లమాధ్యమంలో గడిల రేవంత్(గూడూరు) ప్రథమ, బి రాకేష్(తీగలవేణి) ద్వితీయ, ముదునూరి ప్రశాంత్ తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. తెలుగు మాధ్యమంలో బానోతు మహేష్(తీగలవేణి) ప్రథమ, బి రాజ్‌కుమార్(ఎహెచ్ఎస్ గూడూరు) ద్వితీయ, జాటోతు మహేష్(తీగలవేణి) తృతీయ బహుమతులు సాధించినట్లు తెలిపారు. ఈ ఆరుగురు విద్యార్థులు ఈ రెండు విభాగాల్లో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ టాలెంట్ టెస్టు నిర్వహణలో హెచ్‌ఎంలతో పాటు ఫోరం ప్రతినిధులు, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

**44 మంది విద్యార్థులు గైర్హాజర్**

**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**

గూడూరులో కేంద్రీయ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాల కొరకు శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో గూడూరు, ఖానాపురం, నల్లబెల్లి, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన 292 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా శనివారం ప్రవేశ పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి 248 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్షా కేంద్రం సూపరిండెంట్‌గా వ్యవహరించిన హెచ్ఎం చీర భిక్షపతి తెలిపారు. పరీక్ష జరుగుతున్న సమయంలో జిల్లా విద్యాధికారి రామారావు, తహసిల్దార్ అశోక్‌కుమార్‌లు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి నిర్వహణను పరిశీలించారు. ఐదు



మండలాల నుండి తమ పిల్లలతో తరలివచ్చిన పేరెంట్స్ పరీక్ష కొనసాగిన రెండు గంటల పాటు పరీక్షా కేంద్రం వద్దనే వేచి ఉండి పరీక్ష ముగిసిన తర్వాత తమ పిల్లలను తీసుకొని వెళ్లారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని చిన్నఎల్లాపురం శివారు హోముతండాకు చెందిన ఇస్లావత్ శ్రీనుతో పాటు నలుగురు ఇటీవల జరిగన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, బంధువులను పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిలు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల సమీప బంధువైన ఆ గ్రామ సర్పంచ్ బాలునాయక్‌తో వీరు మాట్లాడి ప్రమాద సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రూ.5వేలు ఆర్థికసాయమందించారు. అనంతరం గూడూరులో ఇటీవల మృతి చెందిన పూజరి చంద్రయ్యగౌడ్ కుటుంబ సభ్యులను కూడా వీరు శనివారం పరామర్శించారు. చంద్రయ్యగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాకుబ్‌పాషా, నరేందర్‌రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజన ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

**కొత్తగూడ జనవరి 20 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మండల విద్యాకేంద్రం కార్యాలయంలో ఆధార్ సొసైటి ఆదివాసీ గిరిజన ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఇడబ్ల్యూసిఎ రాష్ట్ర బాధ్యలు దనసరి అంజయ్య,చుంచ సారయ్య, వట్టం సాయిలు, తోలెం దెవదాస్, ఈసం రాజమ్మ, యాప భ్రమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు ఈసం నర్సింహారావు, సువర్ణపాక సమ్మయ్య, జెజ్జరి శివక్రిష్ణ, మొల్కం వీరస్వామి, ఈసల లక్ష్మయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇర్ప చంద్రయ్య, వాసం పాపయ్య, ఆలూరి కన్నయ్య, ఆలూరి శంకర్, కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సుభాష్, వాసం కిషెందర్, పెనక వెంకటలక్ష్మి, లక్ష్మన్, పూనెం రామచంద్రర్, కల్తి చంద్రకళ, కల్తి నరేందర్, ఇర్ప క్రిష్ణ, ఆదివాసీ నిరుద్యోగుల సంఘం బాధ్యులు పూనెం సంధీప్‌కుమార్, ఏంపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా అధ్యక్షుడిగా యాదగిరి

**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**



స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన కామగాని యాదగిరిగౌడ్ ఎన్నికయ్యారు. స్వేరోస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు యాదగిరిగౌడ్ తెలిపారు. జిల్లా కార్యవర్గంలో తనతో పాటు ప్రధాన కార్యదర్శిగా నెమ్మతి రమేష్, ఉపాధ్యక్షుడిగా మంకాళి గౌతం, జాయింట్ సెక్రెటరీగా అలువాల మధు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గూడెల్లి అశోక్, కోషాధికారిగా మిడ్తపల్లి సురేందర్‌లను ఎన్నుకున్నట్లు యాదగిరిగౌడ్ తెలిపారు. అక్షరం-ఆరోగ్యం-ఆర్థికం ధ్యేయంగా పని చేస్తున్న స్వేరోస్‌నెట్‌వర్స్ వ్యవస్థాపకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో తమ కార్యకలాపాలు విస్తృతం చేసేందుకు కృషి చేస్తామని, తమ ఎన్నికకు సహకరించి స్వేరోస్ నెట్‌వర్క్ రాష్ట్ర కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బాలికల హైస్కూల్‌ను సందర్శించిన డిఇఓ



**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**

గూడూరులోని జిల్లాపరిషత్ బాలికల హైస్కూల్‌ను జిల్లా విద్యాధికారి రామారావు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. ఉపాధ్యాయ సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఎస్ఎస్‌సిలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థినులను ఆ దిశగా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు కూడా వార్షిక పరీక్షల పట్ల ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్నభోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. శుభ్రంగా, రుచిగా విద్యార్థులకు భోజనం అందించానల వంట కార్మికులను డిఇఓ కోరారు. ఈ సందర్శనలో ఎసిజిఇ శ్రీరాములు, సిఆర్‌పి శోభన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన తహసిల్దార్

**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**



మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్‌ఓలకు పలు సూచనలు చేసారు. అదే విధంగా మండలంలోని మచ్చర్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌ను తహసిల్దార్ సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి వంట కార్మికులకు పలు సూచనలు చేసారు. ప్రభుత్వ మెనూను ఖచ్చితంగా పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కోరారు.

# పార్లమెంట్ ఎన్నికలలోపు కులగణన ప్రకటన చేయాలి

*నల్లగొండ అర్బన్, జనవరి 20, ప్రభాతవార్త:*
పార్లమెంట్ సమావేశాలలో బిసి బిల్లు పెట్టాలని, జనగణలో కులగణన చేయాలని, బిసి ఉద్యోగుల ప్రమోషన్‌లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర బడ్జెట్‌లో బిసి అభివృద్ధికి 2లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5,6 తేదీలలో ఛలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి పార్లమెంట్ వద్ద వేలాది మంది భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర బిసి యువజనసంఘం అధ్యక్షులు నీల వెంకటేష్ ముదిరాజ్ తెలిపారు. శనివారం పట్టణంలోని ఎల్‌పిటి మార్కెట్ సంఘం కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాది మంది బిసి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని 30 సంవత్సరాలుగా ఢిల్లీ పార్లమెంట్ వద్దన 102సార్లు ధర్నాలు చేశామని 66 సార్లు ప్రధాన మంత్రులు కలిసినచర్చలు జరిపామన్నారు. కేంద్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో 2లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలని కోరారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జాతీయ స్థాయితెలుగు రాష్ట్రాలలో ఉన్న మాదిరిగా పూర్తి ఫీజుల రియింబర్స్‌మెంట్ ప్రతి విద్యార్థికి రూ. 20వేల స్కాలర్‌షిప్ పథకం పెట్టాలి. అలాగే నాణ్యమైన విద్య కోసం ఎస్సీ, ఎస్టీ, బిసి, రెసిడెన్షియల్ పాఠశాల స్కీం, హాస్టల్లు మంజూరు



చేయాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ బిసి కులగణన, పార్లమెంటులో బిసి బిల్లు పెడతామని ప్రకటిస్తుందో ఆ పార్టీకే బిసిలు మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు గుండు వెంకటేశ్వర్లు, మహిళాసంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి, నాయకులు కదిరి, బక్కతట్ల వెంకన్న యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి దుర్గా, వల్లకీర్తిశ్రీనివాస్, పగిళ్ల కృష్ణ, పున్న వీరేశం, వనం లలిత, సతీష్‌యాదవ్, చెరుపల్లి సదానందు, కర్నాటి మచ్చ గిరి, గద్దం దశరథ, గోడ శివ, కల్లూరి రమణ, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామ మందిరం కల సహకారమైంది

నూకల నరసింహారెడ్డి
*నల్లగొండ అర్బన్, జనవరి 20, ప్రభాతవార్త:*
ఈనెల 22వ తేదిన అయోధ్యలో భవ్యరామ మందిర నిర్మాణ కల సహకారం అవుతున్నందున ప్రజ లందరికీ శుభాకాంక్షలు తెలిపినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూలక నరసింహారెడ్డి తెలిపారు. శని వారం నల్లగొండ పట్టణం పానగల్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రధాన



మంత్రి పిలుపు మేరకు స్వచ్ఛ తీర్థ క్షేత్ర అభియాన్‌లో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 500 సంవత్సరాలనుండి అయోధ్యలో రామమందిరం నిర్మాణం కోసం పోరాటం నడుస్తుంది చివరికి సుప్రీం కోర్టు చారిత్రక తీర్పుతో రామమందిరం నిర్మాణానికి అడ్డంకులు తొలిగిపోయి ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి అయ్యి జనవరి 22న భవ్య మందిరంలో బాల రామయ్య విగ్రహ ప్రతిష్ట జరగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రజలు అందరూ ఆరోజు మన ఇంటిని శుభ్రం చేసుకొని ఇంట్లో పూజాకార్యక్రమాలు చేసుకొని ప్రతిఒక్కరు మీ దగ్గరలో ఉన్న దేవాలయానికి చేరుకొని భక్తులందరూ కలిసి సామూహిక శ్రీరామ సంకీర్తనాలు, భజనలు పూజలు, చేస్తూ విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం స్థానికంగా ఆలయాల్లో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్‌లో తిలకించాలని ప్రతిష్ట అనంతరం అయోధ్య నుండి మన ఇంటికి చేరిన అక్షింతలను కుటుంబ సభ్యులందరికి అందించాలని సాయంత్రం మన ఇంటి ముందు తప్పకుండా కనీసం 5 లేదా అంతకంటే ఎక్కువ ప్రమిదాలతో దీపాలను వెలిగించి బాణా సంచా కాల్చి దీపావళి వేడుక జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నల్లగొండ నియోజకవర్గ కన్వీనర్ దాయం భూపాల్‌రెడ్డి, నల్లగొండపట్టణ బిజెపి అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి, మీడియా ఇంచార్జి పెరిక మునికుమార్, పానగల్ శక్తికేంద్ర ఇంచార్జి మహేష్, వెంకన్న, శ్రీకాంత్, నాగరాజు, రామ భక్తులు, ఆలయ కమిటి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఆలయాల శుద్దీకరణ

*చౌటుప్పల్, జనవరి 20 ప్రభాతవార్త*
అయోధ్యలోని రామాలయంలో ఈ నెల 22న రాముడి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంను బిజెపి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శుభ్రపర్చారు. ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం ప్రతి ఇంటిలో ఐదు దీపాలను వెలిగించా లన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, భిక్షమాచారి, కాసుల వెంకటేశం, గోవర్ధన్‌రెడ్డి, ఎల్లంకి పాండు, రాజపేట అశోక్, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, మలిగె రవి, బుద్ద సురేష్, రమ్య, దుర్గయ్య, గణేష్ తదితరులున్నారు.

**మార్కండేయ దేవాయలంలో..**
అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో బాలరాముని ప్రాణ ప్రతిష్టా వేడుకలను పురస్కరించుకుని స్థానిక మార కండేయ దేవాలయంను శనివారం శుభ్రపర్చారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహ, ప్రధాన కార్యదర్శి గోశిక బావనారుషి, ప్రతినిధులు గంజి వెంకటేశం, బడుగు సుజాత నర్సింహ, సుంచు రాజు, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, యాదగిరి, పురుషోత్తం, క్రిష్ణ, శ్రీను తదితరులున్నారు.





## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**...సూపర్వైజర్ సుజాత**
*చండూరు రూరల్,20జనవరి,ప్రభాతవార్త:*
మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత అన్నారు. శనివారం మండల పరిధిలోని కస్తాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం 2లో జరిగిన మహిళా సాధికారత కార్యక్రమంలో భాగంగా మహిళలకు మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ఉండాలని అన్నారు. ప్రతి మహిళ స్వతహాగా నిర్ణయాలు తీసుకొనే స్థాయికి సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ చిన్నారుల తల్లిదండ్రులు, మహిళలు, కిశోరబాలికలు, అంగన్వాడీ టీచర్ కళ్యాణి, ఆయా మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## కిడ్నీ వ్యాధులపై ప్రజలకు అవగాహన

*మునుగోడు జనవరి 20 ప్రభాతవార్త*



మండలంలోని వెల్మకన్నె గ్రామంలో ఇండియన్ మెడికల్ రీసెర్చ్ ఎన్ఐఎన్ హైద్రాబాద్‌వారు గ్రామస్థులకు శనివారం సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ గ్రామస్థులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో డిప్యూటి డైరెక్టర్ జె.శ్రీనివా సరావు, హస్సేన్, ప్రీతి, హిమబిందు, లోకేష్, ఏఎన్ఎం అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో 20 హెచ్ఎల్‌వై 1. ఆడపిల్లలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీవో

## ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి సీడీపీవో పద్మావతి

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 20:*



ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్దులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. శనివారం ప్రాజెక్టు అనుముల పరిధిలోని హాలియా గురుకుల పాఠశాలలో బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా న్యూట్రిషన్ వివరాలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేశారు. అదే విధంగా రక్తహీనత రాకుండా రాగిజావలాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అమ్మాయిల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యావారాలు, బాల్య వివాహాలు నిర్మూలనావశ్యత పై బాలికలకు అవగాహన కల్పించారు. అదే విధంగా బాలికలు రోజు యోగా, ధ్యానం చేయడం వల్ల శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత, చురుకుదనం, ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సువర్ణ, సూపర్‌వైజర్ కె.రమాదేవి, గురుకుల ప్రిన్సిపాల్ బి.సంధ్య, అధ్యాపక బృందం, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : జెడ్పీటిసి

*బీబీనగర్, జనవరి 20 ప్రభాతవార్త*



మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ముందు వరుసలో నిలబడటం మనకు గర్వకారణమని జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీలో సర్పంచ మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా అధ్యక్షతన జిల్లా మహిళా సాధికారిత విభాగం, మిషన్ శక్తిల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలబడటం మనకు గర్వకారణమన్నారు. బాలుర నిష్పత్తి చాలా తక్కువ ఉందని, ఇంకా అంగన్‌వాడి, ఆశా వర్కర్లు, ఫీల్డ్‌లో ఉంటూ ఆడ పిల్లలంటూ చేయబోతున్న భ్రూణ హత్యలను నిర్మూలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ ఎండి.దస్తగిరి, వార్డు సభ్యులు రొడ్డ యమున, సామల వేణు, పొట్ట అంజి, టంటం రాఘవేందర్, రొడ్డ శ్రీను, ఎలుగల నరేందర్, పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, మహిళా సాధికారిత కో-ఆర్డినేటర్ నికిత, భార్గవి, మనిషా, అంగన్‌వాడి, ఆశా వర్కర్లు, తదితరులున్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలి : కలెక్టర్ హనుమంతు



**బీబీనగర్, జనవరి 20 ప్రభాతవార్త :** 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే కోరారు. శనివారం భువనగిరిలోని బహర్‌పేట 83,85, 93, 94, 96 పోలింగ్ కేంద్రాల్లో, బీబీనగర్‌లోని 139, 140, 141 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన ఓటరు క్యాంపులను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని, ఆది వారాల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను నిర్వహించబడుతుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలన్నారు. మరణించిన ఓటర్లను ఫారం 8 మార్పులకు సంబంధించి నిబంధనల ప్రకారం పరిశీలించి తొలగించాలని ఆయన సూచించారు. కొత్త ఓటర్ల నమోదుకు అవగాహన కల్పించాలని, 18 సం.రాల యువ ఓటర్లను క్షేత్ర స్థాయిలో గుర్తించాలని సూచించారు. జనవరి 25వ తేదీ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా క్షేత్ర స్థాయిలో ఓటరు నమోదుకు ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు అంజిరెడ్డి, శ్రీధర్, బూత్ లెవల్ అధికారులు తదితరులున్నారు.

## కోర్టు స్టేతో నిలిచిన అవిశ్వాసం

నడిగూడెం, జనవరి 20 ప్రభాతవార్త



కోర్టు స్టేతో నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ చైర్మన్‌పై శనివారం నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మానం నిలిచిపోయింది. 2023 డిసెంబర్ 27న 9 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానానికై లిఖితపూర్వకంగా జిల్లా సహకార అధికారికి ఫిర్యాధు చేశారు. సహకార సంఘంలో చోటుచేసుకున్న పలు అక్రమాలను ఫిర్యాధులో పేర్కొంటూ అవిశ్వాస తీర్మానానికై డిమాండ్ చేశారు. శనివారం అవిశ్వాసం నిర్వహించేందుకు డైరెక్టర్లకు నోటీసులు జారీ చేశారు. ఈ నేపధ్యంలో చైర్మన్ పుట్టా రమేష్ కోర్టును ఆశ్రయించడంతో ఈ నెల 18న కోర్టు స్టే ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా సహకార అధికారి శ్రీధర్ తెలిపారు. కోర్టు తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా అవిశ్వాస తీర్మానంపై నిర్ణయించనున్నారు. అవిశ్వాసం ఉందని 10 మంది డైరెక్టరుల హాజరయ్యారు. వైస్ చైరమన్ రాములు, డైరెక్టర్లు సుధాకర్‌రెడ్డి, రమాదేవి, జయమ్మ, వెంకటరెడ్డి, సోమ్లా, కృష్ణప్రసాద్ తదితరులు కార్యాలయానికి వచ్చారు. కోర్టు నుండి వచ్చిన స్టేను తమకు తెలియజేయడంలో జాప్యం చేశారని పలువురు డైరెక్టర్లు విలేకరుల సమావేశంలో ఆరోపించారు. అవిశ్వాస తీర్మానానికి వచ్చిన తరువాతే కొందరు డైరెక్టర్లకు విషయం తెలిసిందని వారు పేర్కొన్నారు. ఎట్టకేలకు కోర్టు స్టేతో అవిశ్వాస తీర్మానం నిలిచిపోయింది.

## పేదల పాలిట వరంగా వికసిత భారత్ సంకల్ప యాత్ర : కేంద్ర మంత్రి ఆర్‌కె.సింగ్






మొదటి పేజీ తరువాయి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండంలోని ఎయిమ్స్ ఆవరణలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివక్షతకు తావు లేకుండా సబ్‌కా సాత్ సబ్ కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను మరింత అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ప్రధాని విశేష కృషి చేస్తున్నారన్నారు. ప్రతి పేదవాడి అభివృద్ధికి అన్ని సదుపాయాలు అందించాలని ఉద్దేశంతో వివిధ విధానాలు పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని, పేదల పాలిట వరంగా వికసిత భారత సంకల్ప యాంత్ర అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరాలనే ఉద్దేశంతో ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. గత పదేళ్ల మోడీ పాలనలో ప్రజల్లో ప్రభుత్వంపై అంతులేని విశ్వాసాన్ని పెంచిందన్నారు. ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 2.33 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు సురక్షిత తాగునీటి సదుపాయం కల్పిస్తూ ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ కల్పించడం జరిగిందన్నారు. ప్రతి పేదవాడికి ఉచితంగా ఐదు కిలోల ఆహార ధాన్యాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిడిపిలో పదవ స్థానంలో ఉన్న భారతదేశాన్ని మోడీ నాయకత్వంలో ఐదవ స్థానంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి పేద వాడికి ఆధనిక వైద్యంను అందుబాటులోకి తీసుకరావడం కోసం బీబీనగర్‌లో ఎయిమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో విద్యుత్ ఉత్పాదన ఘననీయంగా పెరిగిందన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలోనే మొదటి స్థానంలో మహాశక్తి దేశంగా నిలుస్తుందన్నారు. కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని లూటీ చేసిందన్నారు. కేసిఆర్ కుమార్తె కవిత లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటుందని, ఎవ్వరిని వదిలేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులున్నారు.

## రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోగా ఎంపిక

ప్రభాతవార్త, సూర్యాపేట



భారతీయ సంతతికి చెందిన, సూర్యాపేట పట్టణానికి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ శశిరవి సుమన్ రుద్రంగి యునైటెడ్ కింగ్‌డమ్‌లోని రాయల సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ(ఎఫ్ఆర్ఎస్‌సి) ఫెలోగా ఎంపికయ్యారు. డాక్టర్ సుమన్ యునైటెడ్ కింగ్‌డమ్, ఐర్లాండ్, కెంట్ అథ్లోన్ ఫార్మా గ్రూప్‌లో సీనియర్ డ్రగ్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ అండ్ కమర్షియలైజేషన్ మేనేజర్(టెక్నికల్ హెడ్) మేనేజర్‌గా పనిచేస్తున్నారు. రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ప్రపంచంలోనే అత్యంత పురాతన రసాయన సంఘం. 2016లో 175వ వార్షికోత్సం జరుపుకుంది. ఫెలో యొక్క వ్యత్యాసం, రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్రీట సభ్యులను గుర్తించింది. ఐదు సంవత్సరాలకు పైగా సీనియర్ హోదాలో ఉన్నారు. రసాయన శాస్త్రాల పురోగతిపై గణనీయమైన ప్రభావాన్ని ప్రదర్శించారు. జ్ఞానం, వృత్తికి సంబంధించిన రంగంగా రాయల్ సొసైటీ కెమిస్ట్రీ సభ్యులు కమ్యూనిటీలో ప్రభావవంతమైన స్థానాలను కలిగి ఉన్నారు. కెమికల్ సైన్ స విలువను ప్రోత్సహించడంలో అమూల్యమైన అనుభవం, నైపుణ్యం నిబద్ధత ఉన్నది. డాక్టర్ సుమన్ 2008లో కాకతీయ యూనివర్సిటీ నుండి ఫార్మసీలో బ్యాచ్‌లర్ డిగ్రీ పూర్త చేశారు. 2010, 2015లో వరుసగా యుకెలోని గ్రీన్‌విచ్ యూనివర్సిటీలో ఫార్మాష్యుటికల్ సైన్ స లో మాస్టర్స్, డాక్టరేట్ అధ్యయనాలను అభ్యసించారు. 2018 జూన్‌లో సైన్స్ కౌన్సిల్ రాయల్ సొసైటీ ఆఫ్ కెమి స్ట్రీచే చార్టర్డ్ సైంటిస్టు హోదాను పొ ందాడు. డాక్టర్ సుమన్ 2019 నుండి రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫార్ములేషన్ సైన్స్ అండ్ టెక్నాలజి ఆసక్తి సమూహం కమిటీలో పనిచేస్తున్నాడు. ఆయన ఎంపిక పట్ల తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కర్నాటి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు గునగంటి వెంకటేశ్వర్లు, నాయకులు సిహెచ్. కృష్ణ, వెంకన్న, కుటుంబ సభ్యులు రుద్రంగి రవి, శశికళ హర్షం ప్రకటించారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## ఈ నెల 22న జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల రాక



**రామన్నపేట, జనవరి20 ప్రభాతవార్త :** మండల ంలోని వెల్లంకి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహ ఆవిష్కరణకు జిల్లా ఇంచార్జ్ మంత్రి, వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ నెల 22న విచ్చేయనున్నట్లు మండల కాంగ్రేస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల రాజిరెడ్డి, పున్న జగన్మోహన్, జినుకల ప్రభాకర్‌లు తెలిపారు. శనివారం విలేకర్లతో వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న చేనేత రంగ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులను వారికి వివరించనున్నట్లు, అనంతరం బహిరంగ సమావేశం నిర్వహించ న్నుట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమా నికి ఎన్‌టీఆర్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు నాయకులు అదిక సంఖ్యలో పాల్గొని విజయంవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి జమీరుద్దీన్, యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం చంద్రశేఖర్, ఎం.పి.టీ.సిలు తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, ఎం.డి రెహాన్, బత్తుల కృష్ణ, నంగునూరి యాదయ్య పాల్గొన్నారు.